



teenmaardesk@gmail.com

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక


ములుగు | సంపుటి : 02 | సంచిక : 329 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 14 మార్చి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## వరంగల్ పార్లమెంట్ అభ్యర్థుల పేర్లను ఖరారు చేసిన బీఆర్ఎస్

తెలంగాణ బ్యూరో, మార్చి 13 (తీన్మార్ న్యూస్): చేవెళ్ల, వరంగల్ పార్లమెంట్ స్థానాల్లో పోటి చేయబోయే బీఆర్ఎస్ అభ్యర్థుల పేర్లు ఖరారు అయ్యాయి. ఈ మేరకు గులాబీ కేసీఆర్ ఇద్దరు అభ్యర్థుల పేర్లను ఇవాళ అధికారికంగా ప్రకటించారు. చేవెళ్ల పార్లమెంటు స్థానానికి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, వరంగల్

మిగతా 2 లో



## సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవం

విమోచనోద్యమంలో అమరవీరు గౌరవసూచికగా

ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ప్రకటన

హైదరాబాద్ విమోచన దినంగా సెప్టెంబర్ 17ని జరుపుకుంటాం: అమిత్ షా

.. వివరాలు 2లో



# తాగునీటి ముప్పు ముంచుకొస్తున్నది

### జల సంరక్షణకు చర్యలు చేపట్టాలి

- వాడిన నీటి రీసైక్లింగ్‌ను పరిశీలించాలి
- ఇంకుడుగుంతల నిబంధన పాటించాలి
- బోర్లు, బావులు ఎండకుండా చూడాలి
- అమలుపై 16లోగా నివేదిక ఇవ్వండి
- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

తీన్మార్ బ్యూరో మార్చి 13 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగరంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నదని, ముప్పు పొంచి ఉన్నదని, నీటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని లేదంటే బెంగళూరులో ఉన్న తీవ్ర గడ్డు పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. నీటి కోసం బెంగళూరు అవస్థలు పడుతున్నదని, ఆ దుస్థితి హైదరాబాద్‌కు రాకుండా పాలకులు, అధికారులు మేలొనాలని ఆదేశించింది. నీటి వినియోగం, అమలు తీరుపై ఈ నెల 16లోగా నివేదిక అందజేయాలని ఆదేశించింది. హైదరాబాద్ -సికింద్రాబాద్ జంటనగరాల్లో తీవ్ర నీటి కొరత ఏర్పడిందని, అధికారులు

మిగతా 2 లో

## 72 లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ

### తెలంగాణ నుండి రెండో జాబితాలో ఆరుగురికి అవకాశం



న్యూ ఢిల్లీ, మార్చి 13 (తీన్మార్ న్యూస్): లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి బీజేపీ అభ్యర్థుల రెండో జాబితా విడుదల చేసింది. మొత్తం 72 స్థానాలకు అభ్యర్థులతో కూడిన జాబితాను పార్టీ అధిష్టానం గురువారం విడుదల చేసింది. ఇటీవల హర్యానా సీఎం పదవికి అనూహ్య రాజీనామా చేసిన మనోహర్ లాల్ ఖట్టర్‌తోపాటు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పేరును కూడా ప్రకటించింది. తెలంగాణ నుంచి రెండో జాబితాలో ఆరుగురు పేర్లను ఖరారు చేసింది. మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థిగా రఘునందన్ రావుకు అవకాశం ఇచ్చింది. ఆదిలాబాద్ నుంచి మాజీ ఎంపీ గోడం నగేష్ పోటీ చేయనున్నారు. మహబూబ్‌నగర్ నుంచి డీకే అరుణ, మహబూబాబాద్ నుంచి సీతారాం నాయక్ బరిలోకి

మిగతా 2 లో

## Paytm వినియోగదారులకి శుభవార్త చెప్పిన NHAI


తీన్మార్ బ్యూరో మార్చి 13 (తీన్మార్ న్యూస్): నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (NHAI) బుధవారం paytmఫాస్ట్‌ట్యాగ్ వినియోగదారులకు కీలక సూచన చేసింది. మార్చి 15, 2024 లోపు మరొక బ్యాంక్ జారీ చేసిన కొత్త ఫాస్ట్‌ట్యాగ్‌ని కొనుగోలు చేయాలని సూచించింది. జాతీయ రహదారులపై ప్రయాణించేటప్పుడు

మిగతా 2 లో

## బీఎస్పీ-బీఆర్ఎస్ పొత్తుపై చర్చలు సఫలీకృతం

కేసీఆర్‌తో భేటీ అయిన బీఎస్పీ రాజ్యసభ ఎంపీ రాంజీ, రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

పోటీ చేసే స్థానాలపై త్వరలో ప్రకటన



.. వివరాలు 2లో



## ప్రభుత్వ స్కూళ్లలో అమ్మ ఆదర్శ కమిటీలు

కమిటీల ఏర్పాటు ఉత్తర్వులు జారీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

తీన్మార్ బ్యూరో, మార్చి 13 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ స్కూల్స్‌లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మహిళా స్వయం సహాయక

మిగతా 2 లో



## ఈసీల నియామకం

### సార్వత్రిక ఎన్నికలకు ఈసీలని నియమిస్తూ ఉత్తర్వులని జారీ చేసిన కేంద్ర ప్రభుత్వం

న్యూ ఢిల్లీ మార్చి 13 (తీన్మార్ న్యూస్): సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇద్దరు ఎన్నికల కమిషనర్లను నియమించింది ప్రభుత్వం. వీరి నియామకానికి సంబంధించి బుధవారం నాడు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ రాజేష్

మిగతా 2 లో

## కేంద్ర ప్రకటించిన విమోచన దినం ఉత్తర్వుల జారీపై మండిపడ్డ సీపీఐ

తెలంగాణ బ్యూరో, మార్చి 13 (తీన్మార్ న్యూస్): సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం జరపాలని కేంద్ర హౌంశాఖ నోటిఫికేషన్ జారీ చేయటాన్ని సీపీఐ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా బుధవారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మీడియాతో

మిగతా 2 లో

## నన్నుఎవరూ కిడ్నాప్ చేయలేదు:ఆరూరి

### పార్టీ మార్పుపై స్పందించిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్



వరంగల్, మార్చి 13 (తీన్మార్ న్యూస్): వరంగల్ లో గత రెండు రోజులుగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పార్టీ మారబోతున్నారని వార్తలు వైరల్ అయ్యాయి. ఆయన బీఆర్ఎస్ పార్టీ మారి బీజేపీలో చేరుతున్నారని చర్చ జరిగింది. ఆయన పార్టీ మార్పుపై వరంగల్‌లో బుధవారం హైడ్రామా కొనసాగింది. ఏకంగా

మిగతా 2 లో



## తహసీల్దార్ రజిని ఇంటితో పాటు 5 చోట్ల ఏసీబీ సోదాలు

### 3 కోట్ల 20 లక్షల ఆస్తులను గుర్తించిన ఏసీబీ అధికారులు

.. వివరాలు 2లో

## విడుదలైన పీజీఈసెట్ 2024 నోటిఫికేషన్




తెలంగాణ బ్యూరో, మార్చి 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం 2024-25 ఏడాదికి గానూ వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించేందుకు స్టేట్ పీజీఈసెట్ 2024 నోటిఫికేషన్ తాజాగా విడుదల చేసింది. ఈ పరీక్షలను జేఎన్‌టీయూహెచ్ నిర్వహించనున్నారు. పీజీఈసెట్

# సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవం

తీన్మార్ బ్యూరో మర్చి 13 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ విమోచనోద్యమంలో అమరవీరులయిన వారికి గౌరవసూచకంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 17వ తేదీని హైదరాబాద్ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. నిజాం పాలన నుంచి హైదరాబాద్ ప్రాంతాన్ని విముక్తి చేసి భారత్‌లో భాగమై అత్యున్నత త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు, అమరవీరులకు ఈ నిర్ణయం సముచిత నివాళి అని అన్నారు. సోషల్ మీడియా పోస్ట్‌లో, మిస్టర్ షా మాట్లాడుతూ, బుధవారం చారిత్రాత్మకమైన రోజు మరియు ఈ నిర్ణయం యువతలో దేశభక్తి జ్వాలని రగిలిస్తుంది మరియు మన స్వాతంత్ర్య ఉద్యమం యొక్క చిహ్నాలను చిరస్థాయిగా మారుస్తుంది.

# Paytm వినియోగదారులకి శుభవార్త చెప్పిన NHAI

**మొదటి పేజీ తరువాయి**

పెనాల్టీలు లేదా రెట్టింపు రుసుములను చెల్లించకుండా సహాయపడుతుందని చీనా× తెలిపింది. ౖఖప్ఎ ఫాస్ట్‌ట్యాగ్ వాడుతున్నట్లైతే టోల్ ప్లాజాల వద్ద అసౌకర్యం కలిగే అవకాశం ఉందని తెలిపింది ఎలాంటి అవాంతరాలు లేని ప్రయాణ అనుభూతిని పొందాలంటే వేరే బ్యాంకుకు చెందిన ఫాస్ట్ ట్యాగ్ తీసుకోవాలని అధికారిక ప్రకటన తెలిపింది.ౖఖప్ఎ పేమెంట్స్ బ్యాంక్‌పై పరిమితులకు సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా,ౖఖప్ఎ ఫాస్ట్ ట్యాగ్ వినియోగదారులు 15 మార్చి 2024 తర్వాత బ్యాలెన్స్‌ని రీఛార్జ్ చేసుకోలేరు. వారు నిర్ణీత తేదీకి మించి టోల్ చెల్లించడానికి తమ ప్రస్తుత బ్యాలెన్స్‌ని ఉపయోగించవచ్చు. మార్చి 15 తర్వాత ఫాస్టాగ్‌లను రీఛార్జ్ చేసుకునే అవకాశం లేకపోయినప్పటికీ అప్పటికే ఖాతాలో ఉన్న బ్యాలెన్స్‌ను ఫాస్టాగ్ చెల్లింపుల కోసం వినియోగించవచ్చు.

# కేంద్ర ప్రకటించిన విమోచన దినం ఉత్తర్వుల జారీపై మండిపడ్డ సీపీఐ

**మొదటి పేజీ తరువాయి**

మాట్లాడుతూ.. కేంద్రం నోటిఫికేషన్ జారీ చేయడమంటే చరిత్రను వక్రీకరించడమేనన్నారు. ఎన్నికల సందర్భంగా ఇలాంటి నోటిఫికేషన్ కేవలం స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే అన్నారు. తక్షణమే ఈ నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంతో అణువంత సంబంధం కూడా లేని వారు విమోచన దినం అంటున్నారని మండిపడ్డారు. వాస్తవాల నుంచి కొత్తతరం ప్రజలను పక్కదోవ పట్టిస్తూ, ఆనాటి పోరాటానికి మతం రంగు పులిమే ప్రయత్నాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

# బీఎస్పీ-బీఆర్ఎస్ పొత్తుపై చర్చలు సఫలీకృతం



హైదరాబాద్, మార్చి 13 (తీన్మార్ న్యూస్): వచ్చే లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఎస్పీ, బీఆర్ఎస్ కలిసి పోటీ చేసే స్థానాలపై పార్టీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతితో చర్చించిన తర్వాతే కీలక ప్రకటన చేయనున్నట్లు బహుజన్ సమాజ్ పార్టీ రాజ్యసభ ఎంపీ, పార్టీ కేంద్ర సమన్వయకర్త రాంజీ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం సాయంత్రం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తో కలిసి సీట్ల పంపకాలు, పోటీ చేసే స్థానాలపై చర్చలు జరిపారు.ఇరు పార్టీల మధ్య సయోధ్య కుదిరిందని తెలిపిన ఆయన బీఎస్పీ పోటీ చేసే స్థానాలను త్వరలో వెల్లడిస్తామని ప్రకటించారు. ఈ భేటీలో పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# నన్నుఎవరూ కిడ్నాప్ చేయలేదు:ఆరూరి



**మొదటి పేజీ తరువాయి**

ఆయన్ను బీజేపీలో చేరకుండా బీఆర్ఎస్ నాయకులే కిడ్నాప్ చేశారని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరూరి బీఆర్ఎస్ పార్టీ సీనియర్‌నేత ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి హైదరాబాద్ వచ్చి కేసీఆర్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆరూరి రమేష్ మీడయాతో మాట్లాడారు. బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నా. అమిత్ షాను కలవలేదు, కానీ, బీజేపీ నాయకులను మాత్రమే కలిశాను. మా పార్టీ నేతలే నన్ను తీసుకుని వచ్చారు. నన్ను బీఆర్ఎస్ నేతలు కిడ్నాప్ చేయలేదు. మా పార్టీ నేతలు నన్ను కిడ్నాప్ ఎందుకు చేస్తారు అని ఆరూరి స్పష్టత ఇచ్చారు.

# తాగునీటి ముప్పు ముంచుకొస్తున్నది

**మొదటి పేజీ తరువాయి**



తగిన చర్యలు తీసుకోవాలంటూ పీఆర్ సుభాష్‌చంద్రన్ 2005లో రాసిన లేఖను హైకోర్టు పిటిషన్‌గా పరిగణించి విచారణ జరుపుతున్నది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే అనిల్‌కుమార్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం బుధవారం ఈ అంశంపై మరోసారి విచారణ జరిపింది. పిటిషనర్ లేఖ రాసే నాటికి ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవని ప్రభుత్వం చెప్పడంతో హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇదేమీ ప్రభుత్వ వ్యతిరేక వ్యవహారం కాదని తేల్చి చెప్పింది. నీరు ప్రజలకుచెందిన నిత్యకృత్యమని స్పష్టం చేసింది. నీటిని రీసైక్లింగ్ ద్వారా వాడుకునేలా చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసింది. రీసైక్లింగ్ ప్లాంట్ ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలని పేర్కొంది.

**ఇంకుడుగుంతలు పరిశీలించాలి**

భవన నిర్మాణాలన్నింటినీ పరిశీలించి ఇంకుడు గుంతలు లేనివాటిని గుర్తించాలని మున్సిపల్‌శాఖ ముఖ్యకార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలనే నిబంధనల అమలుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శికి ఉత్తర్వులు జారీచేసింది. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రతి ఇంటి యజమానికి కనీసం 6 మొకలు సరఫరా చేయాలని గుర్తుచేసింది. మొకలను నాటిన తర్వాత వాటి సంరక్షణ బాధ్యత ఇంటి యజమానిదేనని, విఫలమైతే ఆస్తి పన్నుతో సమానంగా జరిమానా విధించాలని గుర్తుచేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బోర్లు వాల్టా చట్ట నిబంధనలకు లోబడి ఉన్నాయో లేదో భూగర్భ జల శాఖ అధ్యయనం చేసి నిబంధనల అమలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. వర్షపు నీటిని ఒడిసి పుచ్చుకోవాలని తెలిపింది.

# 72 లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ

**మొదటి పేజీ తరువాయి**

దిగుతుండగా పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్, నల్గొండ నుంచి సైదిరెడ్డి పోటీ చేయనున్నారు. సైదిరెడ్డి, గోడెం నగేశ్, సీతారాం నాయక్ ఇటీవలే బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరారు. ఇక తెలంగాణ నుంచి తొలి జాబితాలో తొమ్మిది, రెండో జాబితాలో ఆరు స్థానాలకు అభ్యర్థులను వెల్లడించింది బీజేపీ. ఇప్పటి వరకు 15 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా, వరంగల్, ఖమ్మం స్థానాలను పెండింగ్‌లో ఉంచింది. ఈ జాబితాలో తెలంగాణ (6)తో పాటు దాద్రానగర్ హవేలీ (1) ఢిల్లీ (2), గుజరాత్ (7), హరియాణా(6), హిమాచల్‌ప్రదేశ్(2), కర్ణాటక (20), మధ్యప్రదేశ్ (5), మహారాష్ట్ర(20),, త్రిపుర (1), ఉత్తరాఖండ్ (2) రాష్ట్రాల్లో చొప్పున అభ్యర్థులను ఖరారు చేసింది.

**తెలంగాణ నుంచి ఆరుగురు అభ్యర్థులు ఖరారు**

**రెండో జాబితాలో ప్రముఖులు**

బీజేపీ రెండో జాబితాలో పలువురు కేంద్ర మంత్రుల పేర్లను కూడా ప్రకటించింది. రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ, వాణిజ్య %ూ% పరిశ్రమల మంత్రిత్వ శాఖ పీయూష్ గోయల్, కేంద్ర సమాచారం బ్రాడ్‌కాస్టింగ్ శాఖ మంత్రి అనురాగ్ ఠాగూర్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషిలకు అవకాశం ఇచ్చింది. వీరితోపాటు కర్ణాటక మాజీ సీఎం, షిగ్గావ్ ఎమ్మెల్యే బసవరాజ్ బొమ్మెకు ఈసారి ఎంపీగా చాన్స్ ఇచ్చింది. హవేరి నుంచి ఆయన లోక్‌సభ బరిలో దిగుతున్నారు. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ నుంచి మాజీ సీఎం త్రివేంద్రసింగ్‌రావత్ బరిలో నిలిపింది.

# విడుదలైన పీజీఈసెట్ 2024 నోటిఫికేషన్

**మొదటి పేజీ తరువాయి**

2024లో వచ్చిన ర్యాంకు ఆధారంగా తెలంగాణ రాష్ట్రంలో యూనివర్సిటీలు, అఫిలియేటెడ్ ఇంజినీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ కాలేజీల్లో ఫుల్ టైం ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్, గ్రాడ్యుయేట్ లెవెల్ ఫార్మ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు నోటిఫికేషన్ లో పేర్కొన్నారు. ఈ పరీక్షలకు అర్హులైన వారు మార్చి 16 నుంచి అప్లై చేసుకోవచ్చు. ఈ పరీక్షల ద్వారా మొత్తం 19 విభాగాల్లో ప్రవేశాలు ఉంటాయి. ఏరోస్పేస్ ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్, బయోమెడికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, బయో-టెక్నాలజీ, కెమికల్ ఇంజినీరింగ్, సివిల్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్, ఫుడ్ టెక్నాలజీ, మెటలర్జికల్ ఇంజినీరింగ్, మైనింగ్ ఇంజినీరింగ్, నానో టెక్నాలజీ, జియో-ఇంజినీరింగ్ అండ్ జియో-ఇన్ఫర్మాటిక్స్, మెకానికల్ ఇంజినీరింగ్, ఫార్మసీ, టెక్స్‌టైల్ టెక్నాలజీలో ప్రవేశాలు ఉన్నాయని నోటిఫికేషన్ లో తెలిపారు. ఈ పరీక్షలకు అర్హతలు సంబంధిత విభాగంలో బీఈ, బీటెక్, బీఫార్మసీ ఉత్తీర్ణులై ఉండాలి. ఆసక్తి కలిగిన వారు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. మార్చి 10, 2024వ తేదీ వరకు ఎలాంటి ఆలస్యం రుసుం లేకుండా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. జనరల్ అభ్యర్థులు రూ.1100 , ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులు రూ.600 తప్పనిసరిగా చెల్లించాలి. హైదరాబాద్, వరంగల్‌లలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తారు. రూ.250 నుంచి రూ.5 వేల ఆలస్య రుసుముతో దరఖాస్తులకు చివరి తేదీ మే 14 నుంచి 25 వరకు, 2024 హాల్‌టికెట్ల డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ మే 28, 19 సబ్జెక్టులకు ప్రవేశ పరీక్షలు: జూన్ 6 నుంచి జూన్ 9 వరకు, 2024 పరీక్షలను నిర్వహించనున్నారు.. ఈ పరీక్షల గురించి మరింత సమాచారం తెలుసుకోవాలంటే అధికార వెబ్ సైట్లో తెలుసుకోవచ్చు.


# ఈసీల నియామకం

**మొదటి పేజీ తరువాయి**

ుమార్ గుప్తా (రిటైర్డ్ ఐఏఎస్) ప్రియాన్ష్ శర్మ (రిటైర్డ్ ఐఏఎస్) లను నూతన ఎన్నికల కమిషనర్లుగా నియమించింది కేంద్ర ప్రభుత్వం. కేంద్ర ఎన్నికల కమిషనర్, ఇతర కమిషనర్ల నియామక చట్టం 2023 ప్రకారం ఉన్నతస్థాయి కమిటీ ఇద్దరు కమిషనర్లను నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కమిటీలో సభ్యులుగా భారత ప్రధాన మంత్రి, లోక్‌సభ విపక్ష నేత, కేంద్ర హోంమంత్రి సభ్యులుగా ఉంటారు. బుధవారం అంటే మార్చి 13వ తేదీ నుంచే ఈ కమిషనర్ల నియామకం అమల్లోకి వస్తుంది. వీరి నియామకానికి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్రవేశారు. కాగా, కేంద్ర ఎన్నికల సంఘంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ సహా మరో ఇద్దరు కమిషనర్లు ఉంటారు. వీరిలో ఒక కమిషనర్ గతంలోనే రాజీనామా చేయగా ఇటీవల అరుణ్ గోయెల్ సైతం తన కమిషనర్ పదవికి రాజీనామా చేశారు. దాంతో ఎన్నికల సంఘంలో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ మాత్రమే ఉన్నారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎన్నికల సంఘం ఖాళీ అవడంతో కొత్తగా ఇద్దరు కమిషనర్లను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# తహసీల్దార్ రజిని ఇంటితో పాటు 5 చోట్ల ఏసీబీ సోదాలు

కరీంనగర్, మార్చి 13 (తీన్మార్ న్యూస్): సంపాదనకు మించిన ఆస్తులు ఉన్నాయనే సమాచారంతో ఏసీబీ కరీంనగర్ జిల్లా జమ్మికుంట తహసీల్దార్ రజిని ఇంటితో పాటు ఆమె బంధువుల ఇళ్లలో 5 చోట్ల సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అధికారులకు షాక్ తగిలేల నోట్ల కట్టలు బయటపడ్డాయి. ఉదయం నుంచి కొనసాగిన ఈ సోదాల్లో 3 కోట్ల 20 లక్షల విలువైన ఆస్తులను ఏసీబీ అధికారులు గుర్తించారు. అంతే కాకుండా ఏడెకరాల వ్యవసాయ భూమితో పాటు భారీగా ఓపెన్ ప్లాట్లు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. వాటితో పాటు 1.4 కిలోల బంగారు ఆభరణాలు, లక్ష 40 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. దీంతో తహసీల్దార్ రజినికి కరీంనగర్ కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది.



# ప్రభుత్వ స్కూళ్లలో అమ్మ ఆదర్శ కమిటీలు

**మొదటి పేజీ తరువాయి**

సంఘాల సేవల్ని ఉపయోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక మౌలిక సదు-పాయాలకు సంబంధించిన పనులను అమలు చేయడం, పర్యవేక్షించడం, బలోపేతం చేయడం, నిర్వహించడం, విద్యార్థులకు పాఠశాల యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం వంటివి అందజేయడంతోపాటు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య పనులను చూసుకోవడం అంతా ఇక అమ్మ ఆదర్శ కమిటీలదే.

**అమ్మ ఆదర్శ కమిటీల బాధ్యతలు**

1) ప్రాథమిక మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం.
2) బాలికల మరుగుదొడ్ల నిర్మాణం.
3) తాగునీటి సౌకర్యాలు కల్పించడం.
4) చిన్న, పెద్ద మరమ్మతు పనులను చేపట్టడం.
5) ఇప్పటికే ఉన్న %ూ% పనిచేయని టాయిలెట్ల పునరుద్ధరణ, నిర్వహణ.
6) తరగతి గదుల విద్యుద్దీకరణ.
7) పాఠశాల ప్రాంగణంలో పారిశుధ్యం %ూ% నిర్వహణ.
8) విద్యుత్ బిల్లులను తగ్గించేందుకు సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు.
9) పాఠశాల మొత్తం నిర్వహణ.
10) యూనిఫాంలను కుట్టడం.

అమ్మ ఆదర్శ పాటశాల కమిటీలు పాఠశాల స్థాయిలో మహిళ ఎస్‌హెచ్‌జీ సభ్యుల నుంచి ఏర్పాటు చేయబడతాయి. గ్రామ సంస్థ/ఏరియా స్థాయి సమాఖ్య అధ్యక్షులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అధ్యక్షుడిగా ఉంటారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెంబర్ కన్వీనర్‌గా ఉంటారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టే అన్ని కార్యక్రమాలను సమన్వయం చేస్తారు. ఇకపై ప్రభుత్వ స్కూల్స్ నిర్వహణ బాధ్యత మహిళ స్వయం సహాయక సంఘాలదే.

# విద్యుత్ ఉద్యోగులకు పూర్వ స్థానాల్లో పోస్టింగ్ కల్పించాలి

**టిజెఎస్ అధినేత టిఎస్ ట్రాన్స్కో జెన్కో చైర్మన్ కి లేఖ**



తెలంగాణ బ్యూరో, మార్చి 13 (తీన్మార్ న్యూస్): గత ప్రభుత్వంలో విద్యుత్ ఉద్యోగులు సమ్మె నోటీసు ఇచ్చిన కారణంగా ఉద్యోగస్తులను సుదూర ప్రాంతాలకు బదిలీ చేశారని, తిరిగి వారిని పూర్వ స్థానాల్లో పోస్టింగ్ కల్పించాలని కోరుతూ టిజెఎస్ అధినేత ప్రొఫెసర్ కోదండరాం బుధవారం టిఎస్ ట్రాన్స్కో జెన్కో చైర్మన్, ఎండి సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వీకి లేఖ రాశారు. తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల సంఘం తమ డిమాండ్లపై గత ఏడాది ఏప్రిల్ నాలుగో తేదీన సమ్మె నోటీసు ఇచ్చిందని తెలిపారు. ఈ నోటీసుకు గత ప్రభుత్వం స్పందించక పోవడం తో 25 వ తేదీన సమ్మెలో పాల్గొన్నారని తెలిపారు. సమ్మెను కక్ష సాధింపులో భాగంగా ఉద్యోగస్తులను కనిష్టంగా 60 కి.మీ. నుండి 450 కి.మీ. పని చేసే స్థలం 450 కిలో మీటర్ల సుదూర ప్రాంతాలకు బదిలీ చేశారని పేర్కొన్నారు. వారిని గతంలో పని చేసే ప్రదేశానికి తిరిగి పోస్టింగ్ ఇవ్వాలని కోదండరాం తన లేఖలో ఎండీని కోరారు.

# వరంగల్ పార్లమెంట్ అభ్యర్థుల పేర్లను ఖరారు చేసిన బీఆర్ఎస్

**మొదటి పేజీ తరువాయి**

ఎంపీ సీటుకు మాజీ మంత్రి కడియం శ్రీహరి కూతురు కడియం కావ్య పేర్లను కేసీఆర్ అనౌన్స్ చేశారు. కాగా, కేసీఆర్ బుధవారం వరంగల్ జిల్లా నేతలతో చర్చలు జరిపారు. వరంగల్ ఎంపీ టికెట్‌ను వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు ఇవ్వాలని జిల్లా నేతలు ప్రతిపాదించగా ఆయన పోటీ చేయడానికి తిరస్కరించారు. దీంతో వరంగల్ ఎంపీ టికెట్‌ను బీఆర్ఎస్ సీనియర్ నేత కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యకు కేటాయించారు. ఇక, చేవెళ్ల నుండి పోటీ చేయడానికి బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి విముఖత వ్యక్తం చేయడంతో చేవెళ్ల నుండి సీనియర్ నేత కాసానిని బరిలోకి దింపుతున్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఇంధన రంగంలో ముందడుగు

ప్రభుత్వరంగంలోని చమురు, సహజవాయు సంస్థ (ఓఎన్‌జీసీ) కృష్ణా–గోదావరి బేసిన్‌లో తిరిగి చమురు ఉత్పత్తిని ప్రారంభించిందన్న వార్త తెలుగువారందరికీ ఎంతో ఆనందాన్ని కలిగించింది. దశాబ్దాలుగా తెలుగు వారు, భారత ప్రభుత్వం చేస్తున్న నిరీక్షణ ఫలించింది. ఓఎన్‌జీసీ తన డి–5 బ్లాక్‌లో ఉత్పత్తిని ప్రారంభించినట్టు ఆ సంస్థ సోమవారం వెల్లడించింది. ఇది దేశానికే కాకుండా, రాష్ట్రానికి శుభవార్త. కేజీ బేసిన్‌లో చమురు ఉత్పత్తి కోసం ఎంతో కాలం స్థానికులు ఎదురు చూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ తీరానికి 35 కిలోమీటర్ల దూరంలో రిలయె న్స్ బ్లాక్–6 పక్కనే ఈ బ్లాక్ ఉంది. సముద్ర మట్టానికి 3,000 నుంచి 3,200 మీటర్ల లోతున ఉన్న ఈ బ్లాక్ అభివృద్ధి కోసం ఓఎన్‌జీసీ ఇప్పటికే 512 కోట్ల డాలర్లను ఖర్చు చేసింది. ఈ క్షేత్రంలో 2.35 కోట్ల టన్నుల చమురు, 50.71 బిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్ నిక్షేపాలు ఉన్న ట్టు అంచనా. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి ఈ వివరాలు తెలియజేస్తూ రోజుకు 45 వేల బారళ్ల చమురు,10 మిలియన్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల సహజవాయువును ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగి ఉందని వివరించారు.ఈ ఏడాది మే–జూన్ నాటికి ఉత్పత్తి సామర్థ్యాన్ని చేరుకోవచ్చని ఆయన వివరించారు. ఇది ఆచరణలోకి వ స్తే చమురు, గ్యాస్ రంగంలో మన దేశం ఎదుర్కొంటున్న సమస్యలు చాలా మటుకు పరిష్కారం అవుతాయి. మన దేశంలో వినియోగం అయ్యే పెట్రోలి యం ఉత్పత్తుల్లో 80 శాతం విదేశాల నుంచి దిగుమతి అవుతున్నాయి. ముఖ్యంగా గల్ఫ్ దేశాలపై వీటి కోసం ఆధారపడటం వల్ల ఆ దేశాల్లో ఘర్షణలు, యుద్ధాలు అనివార్యమైనప్పుడు చమురు, సహజ వాయువుల ధరలు ఆకాశాన్ని అంటడం సహజంగా జరుగుతోంది. చమురు ఎగుమతులను రాజకీయ అస్త్రంగా అగ్ర, సంప న్న దేశాలు వినియోగించుకుంటున్నాయి. దీనివల్ల వర్ధమాన దేశాలపై ఆర్థిక భారం పెరుగుతోంది. కేజీ బేసిన్‌లో సహజవాయువు ఉత్పత్తి ప్రారంభమైతే అదనంగా 7 శాతం గ్యాస్ నిల్వలు జమ అవుతాయి.కేజీ బేసిన్‌లో చమురు, గ్యాస్ ఉత్పత్తి ఇంధనరంగంలో గొప్ప ముందడుగు అని ప్రధాని నరేంద్రమోడీ అభివ ర్ణించారు. సహజ వనరులకు మన దేశం పెట్టింది పేరు. వాటిని వినియోగించుకుని వీలైనంత వరకు దిగుమతు లను తగ్గించుకోవాలన్న పిలుపును ఆయన అధికారం లోకి రాగానే ఇచ్చారు. అందుకు అనుగుణంగానే విదేశీ పరిజ్ఞానంతో మన దేశంలోనే రక్షణ రంగ సామగ్రిని, ఇతర సాంకేతిక ఉపకరణాలను తయారు చేసుకోవడా నికి మేక్ ఇన్ ఇండియా నినాదాన్ని ఇచ్చారు. ఇది చాలా వరకూ ప్రతిఫలించింది. ఓఎన్‌జీసీలో క్లస్టర్–2లో ఉత్పత్తులు 2021లోనే ప్రారంభం కావల్సి ఉండగా, కోవిడ్ కారణంగా వాయిదా పడుతూ వచ్చింది. సముద్ర గర్భం నుంచి చమురును వెలికి తీసేందుకు ఆర్మడ్ స్టెర్లింగ్ –వీ అనే కదలాడే నౌకను ఓఎన్‌జీసీ తీసుకుని వచ్చింది. అది షాపూర్‌జీ–పల్లోంజీ ఆయిల్ కంపెనీకి చెందినది. రిలయెన్స్ కేజీ–డీ–6 బ్లాకు పక్కనే ఓఎన్‌జీసీ కంపెనీకి చెందిన డీ డబ్ల్యూన్ 98బై –2బ్లాక్ ఉంది. వీటి పక్కనే ఇంకా చమురు బావులు ఉన్నట్టు గుర్తించారు. వీటిని మూడు క్లస్టర్లుగా విభజించారు.తృతీయ ఆర్థిక శక్తిగా భారత్ ఎదిగేందుకు మోడీ ప్రభుత్వం చేస్తున్న కృషి కి ఈ ఇంధన వనరులు ఎంతో దోహదం చేస్తాయి. విదేశా ల నుంచి చమురును దిగుమతి చేసుకోవడం వల్ల కరెంట్ ఖాతా లోటు పెరిగిపోతోంది. ఏటా వేల కోట్ల విదేశీ మార క ద్రవ్యాన్ని వ్యయపర్చాల్సి వస్తోంది. స్వదేశంలో ఇంధన సామర్థ్యాన్ని పెంచడానికి ఇది ఎంతో దోహదం చేస్తుంది. అంతేకాక, ఓఎన్‌జీసీ బావులు, ఇతర కార్యాల యాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. రాజ మహేంద్రవరంలో మోరంపూడి రోడ్డులో ఓఎన్‌జీసీ కార్యాలయాలు ఇప్పటికే పనిచేస్తున్నాయి. గ్యాస్ నిక్షేపా లు పెరగడం వల్ల ఇంధన వనరులకోసం మన దేశం దిగు మతులపై ఆధారపడాల్సిన అవసరం లేదు. ఈ ఏడాది మే–జూన్ నాటికి ఉత్పత్తి సామర్థ్యాన్ని చేరుకోవచ్చని ఆయన వివరించారు. ఇది ఆచరణలోకి వ స్తే చమురు, గ్యాస్ రంగంలో మన దేశం ఎదుర్కొంటున్న సమస్యలు చాలా మటుకు పరిష్కారం అవుతాయి. మన దేశంలో వినియోగం అయ్యే పెట్రోలి యం ఉత్పత్తుల్లో 80 శాతం విదేశాల నుంచి దిగుమతి అవుతున్నాయి. ముఖ్యంగా గల్ఫ్ దేశాలపై వీటి కోసం ఆధారపడటం వల్ల ఆ దేశాల్లో ఘర్షణలు, యుద్ధాలు అనివార్యమైనప్పుడు చమురు, సహజ వాయువుల ధరలు ఆకాశాన్ని అంటడం సహజంగా జరుగుతోంది. చమురు ఎగుమతులను రాజకీయ అస్త్రంగా అగ్ర, సంప న్న దేశాలు వినియోగించుకుంటున్నాయి. దీనివల్ల వర్ధమాన దేశాలపై ఆర్థిక భారం పెరుగుతోంది. కేజీ బేసిన్‌లో సహజవాయువు ఉత్పత్తి ప్రారంభమైతే అదనంగా 7 శాతం గ్యాస్ నిల్వలు జమ అవుతాయి.వంట గ్యాస్, ఇళ్లల్లో ఇంధన ఖర్చు తగ్గే అవకాశం ఉంటుంది. వాహనాలకు వంటగ్యాస్‌ని ఇప్పటికే వినియోగిస్తున్నారు.దేశీయ పరిశ్రమల్లో గ్యాస్ వినియోగం పెరుగుతుంది. గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాలు మరిన్ని ప్రారంభం కావచ్చు. మనదేశంలో ఇప్పటికే బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాలు లెక్కకు మిక్కిలిగా ఉన్నాయి. గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాలు కూడా పెరిగితే విద్యుత్‌కి లోటు ఉండదు. సరళీకృత ఆర్థిక విధానాలు అమలులోకి వచ్చిన తర్వాత ఓఎన్‌జీసీలో పెట్టుబడులు పెరిగాయి. రిలయెన్స్ ఇండస్ట్రీస్ కూడా ఈ రంగంలో ప్రవేశించి ఉత్పత్తులను పెంచేందుకు కృషి ప్రారంభించింది. దేశం లో చమురు, సహజవాయువుల ఉత్పత్తికి ఇప్పుడు మార్గాలు బహుముఖంగా విస్తరించాయి. ఈ రెండింటికీ కొరత తీరనున్నది. పారిశ్రామికంగా దేశం అభివృద్ధిని సాధించడానికి చమురు, సహజవాయువులు ఎంతో దోహదం చేస్తాయి.

# సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

**– ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు పట్ల ఆర్యవైశ్య సంఘం హర్షం వ్యక్తం**



నేరేడుచర్ల, మార్చి 13(తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం నేరేడుచర్లలో మండలం పట్టణ ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాచకొండ రామ్మోహన్ రావు, పాల్వాయి రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రాచకొండ విజయలక్ష్మి, పట్టణ అధ్యక్షురాలు కందిబండ వాసంతి, జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి అంజయ్య, రాచకొండ శ్రీనివాసరావు, పోలా విశ్వనాథం, కందిబండ శ్రీనివాసరావు, గొల్ల సుధాకర్, గరిణె అరుణకుమారి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తాళ్లూరి లక్ష్మీనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, వనిత క్లబ్ అధ్యక్షురాలు గేల్లీ ప్రసన్న లక్ష్మి, ప్రధాన కార్యదర్శి చెరుకు కవిత, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్వాయి కృష్ణమూర్తి, నీలా శ్రీనివాస్, యాదా అనిల్, గరిణె ప్రసాద్, ఊటుకూరు నటరాజ్, వజ్రం శేఖర్, గజ్జల కోటేశ్వరరావు, గుంటూరు శ్రీను, జూలూరు అశోక్, పాల్వాయి గోపాలకృష్ణ, ఉప్పల కృపాకర్, వజ్రం సత్యనారాయణ, గెల్లి లక్ష్మీ నరసింహారావు, రాచకొండ రమేష్, సాయి శ్రీనివాస్, జెగిని శ్రీనివాస్, అశోక్, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో సిసి రోడ్డులు ప్రారంభోత్సవం



గరిడేపల్లి, మార్చి 13(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండలం, పొనుగోడు గ్రామంలో నీటిపారుదల పౌరసరపరాల శాఖ మంత్రి శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో ఉపాధి హామీ పథకం 10 లక్షలు నిధులతో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కటికం జోగయ్య ఫౌండేషన్ చైర్మన్ కటికం వేణు ఆధ్వర్యంలో మొదటి బిట్టు మచ్చ కృష్ణయ్య ఇంటి నుండి తెరపాటి సైదులు ఇంటి వరకు రెండవ బిట్టు యేడిపాల ఉపేందర్ రెడ్డి ఇంటి నుండి కొమ్మరాజు లింగయ్య ఇంటి వరకు ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో గడ్డిపల్లి మాజీ సర్పంచ్ సుందరి నాగేశ్వరరావు, అలుగుబిల్లి రవీందర్ రెడ్డి, యేడిపాల సత్యనారాయణ రెడ్డి, నక్క మట్టయ్య, కోడి మల్లయ్య, ఆవుల నాగయ్య, పోలంపల్లి సైదులు, చామకూరి గురుస్వామి, చామకూరి సుధాకర్, అలుగుబెల్లి దేవి రెడ్డి, అందే వెంకటేశ్వర్లు, జోగు శంబిరెడ్డి, బిల్లా వెంకటేశ్వర్లు, బాల్తు రామనాధం, మచ్చ కృష్ణయ్య, నేలపట్ల సుదర్శనం, మచ్చ హుస్సేన్, చామకూరి వెంకన్న, మన్నెం వేణు, నక్క సైదులు, హోటల్ రామ్మూర్తి, అనంతు నవీన్, పాపగంటి సందీప్, బత్తిని ప్రశాంత్, షేక్ మస్తాన్, షేక్ సైదులు, షేక్ బాల, సైదులు, ఈ కార్యక్రమంలో పొనుగోడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పై హర్షం

**– ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ జెల్ల వెంకటేశం**



రామన్నపేట, మార్చి 13(తీన్మార్ న్యూస్): పద్మశాలీల సంక్షేమం, అభివృద్ధికై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్ మాజీ డైరెక్టర్ జెల్ల వెంకటేశం హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేనేత సంక్షేమం, అభివృద్ధి కోసం గత ప్రభుత్వాలకు అనేక విన్నపాలు చేసిన పట్టించుకోలేదని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొద్దిరోజుల్లోనే గొప్ప నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్పొరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుమారు 30 లక్షల మంది పద్మశాలీలకు ఒక భరోసాగా పని చేస్తుందనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సహకరించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రచ్చ యాదగిరి, కైరంకొండ నాగభూషణం, దొంత నాగరాజు, మహేశ్వరం అశోక్, సూరపల్లి యాదగిరి, కైరంకొండ నందకుమార్, సంగిశెట్టి నారాయణ, చంద్రమోహన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేసిన ఎంపీటీసీ స్వప్న సుబ్రమణ్యం





మోటకొండుర్, మార్చి 13(తీన్మార్ న్యూస్): మండలంలోని చామాపుర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు ఎంపీటీసీ స్వప్న సుబ్రమణ్యం శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ నిధులతో 5 లక్షలతో, 4 లక్షల ఎంపీ నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రత్యూష, కారోబార్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాశం వేణుగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గంగాపురం గీతా శ్రీశైలం, చందెపల్లి మాజీ సర్పంచ్ జయరాములు, మండల ప్రధాన కార్యదర్శి వల్లాల నవీన్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గంగాపురం శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి రాజాక్, బండి నరసింహ, ఎలిమినేటి లాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చందేపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు





మోటకొండుర్, మార్చి 13(తీన్మార్ న్యూస్): మండలంలోని చందేపల్లి గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులకు ఎంపీటీసీ స్వప్న సుబ్రమణ్యం శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ నిధులతో 5 లక్షలతో నిధులతో, 5 లక్షల ఎంపీ నిధులతో, నాలుగు లక్షలు రూపాయలు 15 వ ఫైనన్స్ నిధులతో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగరాజు సాగర్, మాజీ సర్పంచ్ సుదగాని జయరాములు గౌడ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు బోట్ల నర్సింగరావు, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బోట్ల నగేష్, మండల కార్యదర్శి బోట్ల సంజీవ, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, బస్వారెడ్డి, ఆంజనేయులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, లాలయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు




రామన్నపేట, మార్చి 13(తీన్మార్ న్యూస్): మండలంలోని ప్రాథమిక పాఠశాల వెల్లంకిలో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కలెక్టర్ గా మేకల సహస్ర, అడిషనల్ కలెక్టర్ గా జినుకల గాయత్రీ, జాయింట్ కలెక్టర్ గా నకిరేకంటి అమరేందర్, జిల్లా విద్యాధికారిగా ఇండ్ల మేనక, మండల విద్యాదికారిగా సండ్ల నిహారిక, ప్రధానోపాధ్యాయులు గా గుని డేవిడ్, గా బాధ్యతలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినదిస్తూ వారికి భాహుమతు లు అందజేశారు. కార్యకమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బొమ్మగోని లక్ష్మయ్య, బోయ రాములు, ఇడెం రాజబాబు, గంజి వెంకటగిరి, అంగన్వాడీ టీచర్ కొరబోయిన జ్ఞానేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# బత్తుల మల్లేశం గౌడ్ కుమారుడి వివాహ వేడుకలు



**– హరికృష్ణ & శిల్ప దంపతులను ఆశీర్వదించిన ప్రముఖ వ్యాపారవేత్త**

**– కూనూరు సాయి కుమార్ గౌడ్**

భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 14తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలం, లక్ష్మాపురం గ్రామానికి చెందిన బత్తుల మల్లేశం గౌడ్ కుమారుడు హరికృష్ణ & శిల్ప ల వివాహం కమ్మాగూడెం ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకలకు ప్రముఖ వ్యాపారవేత్త కూనూరు సాయి కుమార్ గౌడ్ హాజరై, నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూనూరు శ్రీనివాస్, కూనూరు రాజు, కూనూరు అంజి, బత్తుల సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మొల్లమాంబ జయంతి



నేరేడుచర్ల, మార్చి 13(తీన్మార్ న్యూస్): రామాయణ కావ్య రచయిత మొల్లమాంబ 584వ జయంతిని నేరేడుచర్ల లోశాలివాహన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి నిరుపేదలకు అరటి పుండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సభ్యులు సిరికొండ ప్రేమ్ కుమార్, సుధాకర్, మహేష్ శ్రీను, రామకృష్ణ, సత్యనారాయణ, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# జాన్ పహాడ్ ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



పాలకవీడు, మార్చి13(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవంలో భాగంగా బుధవారం రోజున పిల్లలు ఒకరోజు ఉపాధ్యాయులు స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిరణ్ కుమార్ మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవం లో విద్యార్థులు తమని తాము పరిపాలించుకుని జ్ఞానం మరియు సాధనాలు కలిగి ఉండేలా ప్రతి అంశం పట్ల అవగాహన పెంచుకోవడమే అని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, శ్రీరామ్ రెడ్డి, నాగరాజు, ఉపేందర్ మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇథనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు నిలిపి వేయాలని

## తహాశీల్దార్ కు వినతి పత్రం

నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, మార్చి 13(తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లా లోని మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండల తాసిల్దార్ కి మరియు నారాయణపేట జిల్లా కలెక్టర్ మేము అనగా గుడేబల్లూరు, హిందూపూర్, కున్సి గ్రామాల రైతులము మీతో విన్నపం ఏమనగా ఒకప్పుడు మా ప్రాంతమంతా కరువు గడ్డి నీటి చెమ్మతకి ఆకుపచ్చని భాగ్యంతో మేము బ్రతుకుతూ, మరేందరికో బ్రతుకునిస్తూ, సాఫీగా సాగుతున్న వేల మాది. అయితే అనుకోని ఉపద్రవంలా జీవ ఇంధనం మా జీవితాలపై విషం నాగుపాము లాగా పడగెత్తింది. దీనితో భవిష్యత్తు ఎలా ఉంటుందో తెలియక అయోమయంతో బ్రతుకుతున్నాం. నాలుగు దశాబ్దాల క్రితం మా ప్రాంతమంతా కరువుతో కాక విలాలంతో తల్లడిల్లేది. 1980 సంవత్సరంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాగునీటిపారుదల సంస్థ వారు మా గోడును చూసి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఎత్తిపోతల పథకం తీసుకువచ్చి మాకు మంచి రోజులను అందించారు. అప్పటినుంచి మా మూడు గ్రామాలు కూడా జలసిరితో మా పల్లెలంతా పచ్చదనాన్ని నింపుకున్నాయి. అప్పటినుండి ఇప్పటివరకు రెండు పంటలు పుష్కలంగా పండిస్తూ, పశుసంపదతో ఇప్పుడిప్పుడే బాగుపడుతు, ఇంక మాకు మంచి రోజులు వచ్చాయి అనుకున్నాం అలాగే ఉన్న ఊరిలో సొంత సేలకల్లో హాయిగా బ్రతికేయొచ్చు అనుకున్నాం. దాదాపు నాలుగు శతాబ్దాలుగా ఆనందంగా మా మూడు గ్రామ ప్రజలు జీవిస్తున్నాం. సుఖ సంతోషాలతో విల్లు విరిసిన మా గ్రామ ప్రజలు ఇప్పుడు భయంతో బిక్కుబిక్కుమంటున్నాం. వలసల బతుకు గోషపోయి ఇప్పుడు సొంత ఊర్లో స్థిర జీవన ఆశలపై ఈ ఇథనాలు కంపెనీ గొడ్డలిపెట్టుగా మారింది. ఎందుకంటే మా పొలాల దాహార్తిని తీర్చే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఎత్తిపోతల పథకానికి ముప్పు పొంచి ఉన్నది. దానితో మా గొంతులు తడిపే ఎత్తిపోతల పథకం గొంతు తెగిపడేలా ఉంది అని భయంతో రోజురోజు చస్తూ బతుకుతున్నాం. ఒకవేళ అదే జరిగితే మా ప్రాంత ప్రజల బతుకులు కాక వినాశనం కానున్నాయి. మా ప్రాంతమంతా కూడా ఎడారిలాగా మారే అవకాశం ఉంది. ఆ యొక్క ఇథనాలు పరిశ్రమను, పరిశ్రమ నుంచి దాదాపు 5 గ్రామాలు తాగునీటి సాగునీటి సాగిస్తున్న కృష్ణానది అంత కూడా కలుషితం కానున్నది. ఎందుకంటే గుడేబల్లూరు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఎత్తిపోతల పథకం పై భాగంలో 100 మీటర్ల దూరంలోనే ఇత్తనాలు కంపెనీ యొక్క లిఫ్ట్ ఇరిగేషన్




పనులు శరవేగంగా సాగుతున్నాయి. అట్టి పనులు జరిగితే ఆ యొక్క కంపెనీ నుండి వెలువడే వ్యర్థాలు అన్నీ కూడా కృష్ణానది మా ఎత్తిపోతల పై బాగన్న వదిలేనున్నారు. దాంతో మా లిఫ్ట్ ఇరిగేషన్ కింద దాదాపు 36 ఎకరాలు సాగుకు అంతరాయం కలుగుతుంది కాబట్టి అట్టి పనులను వెంటనే నిలిపివేయాలని కోరుతున్నాం. ఎందుకంటే ఆ పరిశ్రమ మా ఉనికికే ప్రమాదంగా మారుతుందని, సిరులు పండే మా బంగారు నేలలంతా మస్కాబారబోతున్నాయని ఆవేదన చెందుతున్నాం. మా విన్నపాన్ని అర్థం చేసుకొని ప్రభుత్వ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చొరవ తీసుకొని వెంటనే ఆ పనులను ఆపి మాకు న్యాయం చేకూరుస్తారని ఆశిస్తున్నాం. అలా కాకుండా ఆ పనులను అలాగే కొనసాగితే జడలు విప్పుకుంటున్న కంపెనీపై బీడు భూములను సైతం సాగుచేసిన అలంపట్టి దున్నిన ఇదే చేతులతో పిడికిలి బిగించి ఉద్యమాలు, ఆందోళనలు, రాస్తారోకోలు, చేస్తామని, తెలియపరుస్తున్నాం. గుడేబల్లూర్, హిందూపూర్, కున్సీ రైతులు మరియు ప్రజలు కోరారు.

# కురుమ కులమంత కాంగ్రెస్ కి ఋణపడి ఉంటాం

**-16 కార్పొరేషన్ల ఏర్పాటు చరిత్రాత్మక నిర్ణయం**
**-ఇందిరమ్మ స్ఫూర్తి పాలనలో అన్ని వర్గాలకు సమన్యాయం**
**-కురుమ కార్పొరేషన్ ఏర్పాటును స్వాగతిస్తున్నాం**
**-17 పార్లమెంట్ నియోజక వర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటాం**



ఇబ్రహీంపట్నం, మార్చి13(తీన్మార్ న్యూస్): 16 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని యాచారం మండల్ ఎన్ఎస్యుఐ నాయకులు వన్నాడపు శ్రీకాంత్ అన్నారు. 16 కార్పొరేషన్లను ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం హర్షిస్తున్నామని ఈ సందర్భంగా వన్నాడపు శ్రీకాంత్ మాట్లాడుతూ ఇందిరమ్మ స్ఫూర్తితో రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నారన్నారు. 16 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం ద్వారా ఆయా కులాల వారందరికీ చేయూత దొరుకుతుందన్నారు. కుల మత భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమ ప్రాధాన్యం దక్కాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 16 కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ తీసుకున్న నిర్ణయన్ని తెలంగాణ సమాజం స్వాగతిస్తుందన్నారు. కురుమ కులస్తుల చిరకాల స్వప్నమైన కురుమ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. కార్పొరేషన్ ల ఏర్పాటులో కురుమ కులస్తులకు సామాజికంగా ఆర్థికంగా న్యాయం జరుగుతుందని తెలిపారు. రాబోయే రోజుల్లో అందరి సహకారంతో కార్పొరేషన్ ను మరింత బలోపేతం చేసుకుని కురుమ యువతకు చేయూతని అందించే విధంగా కృషి చేస్తామని వెల్లడించారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా జంపింగ్

**- మదనాపురం ఖాళీ హస్తం గూటికి కీలక నేతలు**
**- త్వరలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ**
**- కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ నేతలు**
**- ప్రజాపాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి**
**- ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం**
**- పార్లమెంట్ ఎలక్షన్ లో భారీ మెజారిటీతో ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని ప్రజలు ఆదరించాలి**
**- పార్టీలతీతంగా సంక్షేమ పథకాలు**
**- పార్టీలో చేరిన ఎంపిటిసి శరత్ రెడ్డి**

దేవరకద్ర ప్రతినిధి, మార్చి 13(తీన్మార్ న్యూస్): త్వరలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా దేవరకద్ర నియోజకవర్గం, మదనాపురం మండలం, కొన్నూర్ గ్రామానికి చెందిన ఎంపీటీసీ, బిఆర్ఎస్ నాయకులు శరత్ రెడ్డి,కొన్నూర్ మాజీ సర్పంచ్ సుక్క జగన్,మాజీ ఉప సర్పంచ్ రఘు నాథ్ రెడ్డి, సతీష్ రెడ్డి, మహమ్మద్ గుడ్ షా, చాకలి తిరుపతయ్య, మరియు కొన్నూర్ తండా, ద్వారక నగర్ గ్రామాలకు



చెందిన బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు జోరుగా హుషారుగా పెద్ద ఎత్తున మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన కు



ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీలు (ఉచిత బస్, 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ బీమా) అమలు చేసిందని, గత నెల 27 వ తేదీన మరో రెండు గ్యారంటీలు (200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్ అందించే కార్యక్రమాలను) నెరవేర్చిందని ఇవే కాకా పేద, మధ్య తరగతి ప్రజల కళ సొంతింటి నిర్మాణంలో భాగంగా మరో (అయిదవ) గ్యారెంటీ పథకమైన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి భద్రాది శ్రీ రాముల వారి సాక్షిగా ముఖ్యమంత్రి నేడు ప్రారంభించారని తెలిపారు. పార్టీలకతీతంగా నిజమైన లబ్ధిదారులకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేస్తామని జిఎంఆర్ తెలియజేశారు. అసెంబ్లీలో ఎన్నికల్లో ఆదరించినట్లే పార్లమెంట్ ఎలక్షన్ లో కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి నీ భారీ మెజారిటీ తో గెలిపించాలని ఎమ్మెల్యే జియంఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఉపాధి కూలీల పెండింగ్ డబ్బులు తక్షణమే చెల్లించాలి

దేవరకద్ర ప్రతినిధి, మార్చి 13(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, మదనాపురం మండలం, అజ్జకోల్లు గ్రామము ఉపాధి పనుల ప్రదేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, కేవీపీస్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రాములు, సంఘం నాయకులు చెన్నయ్య, సత్యనారాయణ, ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు మొగిలి జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లాడుతూ కూలీల సమస్యలు తెలుసుకొంటూ అజ్జకోల్లు ఉపాధి కూలీలకు గత సంవత్సరం పెండింగ్ కూలీ డబ్బులు చెల్లించాలని అన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రతి జాబ్ కార్డుకు 200 రోజుల కూలీ ఇవ్వాలని, రూపాయలు 272 నుంచి 600/- రూపాయలకు కూలీ పెంచాలని పని ప్రదేశంలో కనీసవసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. 7 వారాలు పనిచేసినా ఇప్పటికి కూలీ డబ్బులు గ్రామ ఉపాధి కూలీలకు రాలేదని కోరారు. పెండింగ్ కూలీ డబ్బులు ఇవ్వకుంటే మండల కేంద్రం వరకు ఆందోళన కు సిద్ధం కావలసివస్తుంది అని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్వతి, శిల్ప, వినోద్, పద్మ,



పారిజాత . కురుమూర్తి, కె.మనెమ్మ, గడం వెంకటేష్, మహేశ్వరి, రంచెద్రమ, అలివెల, సుంతని, రాముళ్ళమ్మ, సంజమ్మా, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర వృత్తిదారుల అభివృద్ధికి కృషి చేయాలి

**- కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి**
**- వృత్తిదారులకు 10 లక్షల భీమా సౌకర్యం కల్పించాలి**
**- వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్**



ఇబ్రహీంపట్నం, మార్చి 13(తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో 16 కుల వృత్తిదారులకు కార్పొరేషన్లు, ఫెడరేషన్ నిధులు కేటాయించి అందులో వడ్డెర ఫెడరేషన్ కు నిధులు, చైర్మన్ కేటాయించక పోవడం సిగ్గుచేటు అని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ బుధవారం నాడు ఒక ప్రకటనలో విమర్శించారు. మంగళవారం నాడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో వడ్డర వృత్తిదారులపై చర్చ జరుపకపోవడం వడ్డెర వృత్తిదారులను విస్మరించడం సిగ్గుచేటు అని అన్నారు. వడ్డెర వృత్తిదారుల సమస్యలను పరిష్కరిస్తామని, వడ్డెర ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు విడుదల చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పుడు వడ్డెర వృత్తిదారుల సమస్యలను తుగ్గతోకిందని అన్నారు. అంతేకాకుండా వడ్డర వృత్తిదారులకు 10 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వడ్డేర వృత్తిదారులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నిధులు కేటాయించి వడ్డెర వృత్తిదారుల అభివృద్ధికి కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వడ్డెర వృత్తిదారుల పట్ల చిన్నచూపు తగ్గదని అన్నారు. వడ్డెర వృత్తిదారుల హక్కులైన గుట్టలు, క్వార్వీలపై హక్కులు కల్పించకుండా, వడ్డెర వృత్తిదారుల సమస్యలు పరిష్కారం చేయకుండా వడ్డెర వృత్తిదారుల బతుకులు ఎలా మారుతాయని విమర్శించారు. 50 సంవత్సరాలు దాటిన వడ్డెర వృత్తిదారులకు పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సామాజిక, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన వడ్డెర వృత్తిదారులకు 75 స్వాతంత్య బారత దేశంలో వడ్డెరవృత్తిదారులు తీవ్ర అన్యాయాన్నికి గురైన్నారని అన్నారు. కావున ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి వడ్డేర ఫెడరేషన్ కు నిధులు కేటాయించాలని, లేనియేడల వడ్డెర వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కి సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో చోటు కల్పించాలి

**- గుండ్లపల్లి మండల లారీ ఓనర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జటావత్ గణపతి**

దేవరకొండ, మార్చి 13(తీన్మార్ న్యూస్): దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కి సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి ఇవ్వాలని గుండ్లపల్లి మండల లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గణపతి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. బాలు నాయక్ దేవరకొండ నియోజకవర్గ రాజకీయాలలో గత 35 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. ఆయన ఎంపీటీసీగా, జెడ్పిటిసిగా, రాజశేఖర్ రెడ్డి హాయంలో ఎమ్మెల్యేగా మరియు జెడ్పి చైర్మన్గా ఈ నియోజకవర్గానికి ఎన్నో సేవలు అందించారు 35 సంవత్సరాలుగా రాజకీయాలలో ఉన్న ఎలాంటి ఆస్తులు సంపాదించుకోని నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది ఎమ్మెల్యే బాలునాయక్ అని అలాంటి నిజాయితీగల రాజకీయాలకు మారు పేరైన బాలునాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు, దేవరకొండ అంటేనే పూర్తి గిరిజనులు నివసిస్తున్న నియోజక వర్గం ఈ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బాలు నాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలని, ఎస్ఎల్బీసీ, నక్కల గండి రిజర్వాయర్, డిండి రిజర్వాయర్ అన్ని పూర్తి కావాలంటే బాలు నాయక్ కి మంత్రి పదవి ఒక్కటే పరిష్కార మార్గం అని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.



# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

టేక్మాల్, మార్చి 13(తీన్మార్ న్యూస్): రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు టేక్మాల్ మండల పరిధిలోని దన్నారం గ్రామంలో ఉపాధి హామీ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను టేక్మాల్ మండల అద్యక్షులు నిమ్మ రమేష్, మండల సీనియర్, యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. పల్లెల అభివృద్ధికి కృషి చేస్తున్న మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గత పది సంవత్సరాలుగా వెనుకబడిన ఈ ప్రాంతంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా ఒక్కొకటి ప్రారంభం కావడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో,మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, మాజీ సర్పంచ్ గౌతమ్ మండల సీనియర్ నాయకులు బాగారెడ్డిగారి నర్సింహారెడ్డి, ఎల్లంపల్లి సత్యనారాయణ, మల్లారెడ్డి, రామగళ్ల అంజయ్య, నారాయణ గౌడ్, రాంరెడ్డి, మండల



యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిద్దు, గ్రామ పార్టీ అద్యక్షులు లాడే కిష్టయ్య, యూత్ కాంగ్రెస్ అద్యక్షులు నర్సింలు, మాజీ ఉప సర్పంచ్ శ్రీశైలం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్లు ఉప కులాల వారిగా కేటాయించడం హర్షణీయం



దేవరకద్ర ప్రతినిధి, మార్చి 13(తీన్మార్ న్యూస్): కార్పొరేషన్లు ఉప కులాల వారిగా ఏర్పాటు చేస్తాననడం హర్షించతగ్గా విషయమని మాదిగ సమ్మేళనం జేఏసీ ఇంచార్జ్ నారామన్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం కొత్తకోటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో కొత్తకోట పట్టణంలో ని చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి, దేవరకద్ర శాసనసభ్యులు శ్రీ జి. మధుసూదనరెడ్డి రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశామని తెలిపారు. ముఖ్యమంత్రివర్యులు సహచర క్యాబినెట్ మంత్రులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఎక్కువ జనాభా కలిగిన మాదిగలకు జనాభా దామాషా ప్రకారం 12 శాతం శాతం రిజర్వేషన్లు కల్పించాలని మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ వస్తూ ఉన్నారని గుర్తు చేశారు. అదేవిధంగా ప్రభుత్వము అందించే సంక్షేమ పథకాలు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా గతంలో అందించేవి తద్వారా మాదిగ ఉపకులాలు మాల ఉపకులాలు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వాల దృష్టికి కార్పొరేషన్లను మాదిగ కార్పొరేషన్ గా ఉప కులాల కార్పొరేషన్ గా ఏర్పాటు చేసి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అందించా లని గతంలో డాక్టర్ పిడమర్తి రవి ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ డిమాండ్ ను పరిగణానికి తీసుకొని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మంగళవారం జరిగిన తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో కార్పొరేషన్లు ఉపకులాల వారీగా ఏర్పాటు చేయాలని తీర్మానం చేయడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా జనాభా దామాషా ప్రకారం గా దళితులం దరికీ అంబేద్కర్ అభయహస్తం పథకం 1000 కోట్లు కేటాయించడం సంతోషించదగ్గ విషయమన్నారు. వెనకబడ్డ దళితులందరికీ సమన్యాయం జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగా జేఏసీ నాయకులు శేషన్, విక్రమ్ రాజు, నారమాన్ రవి కిరణ్, నవీన్, జనాంపల్లి కుమార్, ప్రసాద్, నాగరాజు, సుమంత్, భరత్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# అంతూ చిక్కని తీవ్రంగా జ్వరాలు కీళ్ల నొప్పులు వాపులు

- ఇటుక బట్టీల ద్వారా వెలుపడే కలుషితమైన గాలి
- దంతనూర్ గ్రామం బయందోళనలో ప్రజలు
- 99 మంది పేషంట్స్ వ్యాధి లక్షణాలు
- 51మంది పేషంట్స్ కు రక్త నమూనాలు సేకరణ
- అడిషనల్ కలెక్టర్ ఆదేశాల మెడికల్ క్యాంపు
- జిల్లా అదనపు డిఎంహెచ్ఓ డా.శ్రీనివాసులు
- మదనాపురం ఎమ్మార్వో అబ్రహం లింకన్





దేవరకద్ర ప్రతినిధి, మార్చి 13(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, మదనాపురం మండలం, దంతనూరు గ్రామంలో అంతుచిక్కని తీవ్రంగా ఎక్కువగా జ్వరాలు, కీళ్ల నొప్పులు వాపులు తీవ్రంగా ఉండడం వలన వైద్య శిబిరం ఏర్పాటు ఏర్పాటు చేసిన జిల్లా అదనపు డిఎంహెచ్ఓ డా.శ్రీనివాసులు, స్థానిక వైద్యాధికారి డా భవానీ రెడ్డి. విద్య శిబిరం లో మొత్తం 99 మంది పేషంట్స్ ను చూడగా, వ్యాధి లక్షణాలు కలిగిన 51 మంది పేషంట్స్ కు రక్త నమూనాలు సేకరించడం జరిగిందని స్థానిక వైద్యాధికారి డా భవానీ రెడ్డి గారు తెలిపారు. రక్త నమూనా సేకరించి ల్యాబు పంపి, ప్రజలు తాగే నీరు ఆర్డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ నుండి ల్యాబు కి టెస్టింగ్ పంపించినామని ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరాన్ని ఎంపీపీ జన్ను పద్మావతమ్మ, జిల్లా అదనపు డిఎంహెచ్ఓ డా శ్రీనివాసులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమం లో వైస్ ఎంపీపీ యాదమ్మ, ఎమ్మార్వో అబ్రహం లింకన్, ఎంపిడిఓ చెన్నమ్మ, ఎంపిఒ పుష్ప, హెల్త్ సూపర్వైజర్ ప్రమీల, మరియు వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# 33.83 కోట్లతో బెట్టే తండాలో లిఫ్ట్ శంకు స్థాపన

- ముఖ్య అతిదులుగా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- బుజ్జి మోతి లాల్ కృషి ఫలితం అంటున్న ప్రజలు

పాలకవీడు, మార్చి 13(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలం, బెట్టే తండ గ్రామంలో 33.83కోట్ల తో లిఫ్ట్ శాంక్షన్ అయిన సందర్భంగా లిఫ్ట్ శంకుస్థాపన కొరకు గురువారం నాడు ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నటువంటి నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు విచ్చేయుచున్నందున ఈ కార్యక్రమమునకు సజ్జాపురం, బెట్టే తండా, కోమటికుంట, హనుమయ్య గూడెం బెట్టే గూడెం గ్రామాల ప్రజలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ యొక్క కార్యక్రమంను విజయవంతం చేయాలని పత్రికా ముఖంగా పాలకవీడు మండల కేంద్రంలో ముఖ్య



కార్యకర్తల సమావేశంలో ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్, జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు లు మాట్లాడుతూ ఈ యొక్క లిఫ్ట్ ఇరిగేషన్ వలన పలు గ్రామాలకు సాగునీటి కొరత తీరుతుందని, ఎన్నికల సమయంలో ఈ ప్రాంత వాసులకు చేసిన వాగ్దానాలను అధికారంలోకి వచ్చిన 100 రోజులు లోపే నెరవేర్చడం తో పలువురు హర్షం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీలు మీమా నాయక్, మీసాల ఉపేందర్ మండల నాయకులు, ప్రవీణు, సందీప్ నాయక్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలన కోసం ఉద్యమించిన వీరుడు యం.డి సర్వర్

### సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు

వెంకటాపూర్, మార్చి 13 (తీన్మార్ న్యూస్): పేదరిక నిర్మూలన కోసం ఉద్యమించి, పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా, చిరస్మరణీయులుగా నిలిచిన వీరుడు కామ్రేడ్ యం.డి. సర్వర్ అని సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు అన్నారు. బుధవారం నిరుపేదల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన అమరుడు కామ్రేడ్ యం.డి. సర్వర్ 74వ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు, అనంతరం సర్వర్





చారిటబుల్ ట్రస్టు ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ పేదల పక్షాన పోరాటం చేస్తూ, పేదరికం నిర్మూలన కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప త్యాగధనుడు దివంగత సర్వర్ అని వారు అన్నారు, నిరుపేదల అభివృద్ధి కోసం ప్రాణత్యాగం చేసిన సర్వర్ గారిని ఆదర్శంగా తీసుకొని సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్, మహబూబ్ పాషా, సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విజయవంతమైన గ్రూప్స్ పరీక్షల అవగాహన సదస్సు

ములుగు, మార్చి 13 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ములుగులో తెలంగాణ స్కిల్స్, నాలెడ్జ్ సెంటర్ మరియు కళాశాల కెరీర్ గైడెన్స్ ప్లేస్ మెంట్ సెల్ ఆధ్వర్యములో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్స్ పరీక్షల ఉచిత అవగాహన సదస్సు బుధవారం విజయవంతంగా నిర్వహించబడిందని కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. మల్లేశం తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ములుగు ప్రాంతం నుండి వంద మంది అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. మల్లేశం మాట్లాడుతూ ప్రిలిమినరీ మరియు మెయిన్స్ పరీక్ష పాఠ్య ప్రణాళిక ప్రామాణిక పుస్తకాలు, మెళుకువలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్లేస్ మెంట్ సెల్ కో- ఆర్డినేటర్ డా. ఎండి. యాకూబ్ గ్రూప్స్ పోస్టులు, అర్హత, పరిపాలన స్వభావం, పదోన్నతి అవకాశాలు వివరించారు. కళాశాల TSKC కో- ఆర్డినేటర్ డా. జి. మహేందర్ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు సిలబస్ పై అవగాహన పెంచుకొని, పాత ప్రశ్నాపత్రాలను విశ్లేషించాలని పేర్కొన్నారు. కళాశాల ఆర్థిక శాస్త్ర సహాయ ఆచార్యులు ఎం. వెంకన్న పోటీ పరీక్షల్లో అర్థశాస్త్ర అంశాలపై, వృక్ష శాస్త్ర సహాయ ఆచార్యులు డా.డి. సమ్మయ్య శాస్త్ర సాంకేతిక అంశాలపై, ఆంగ్ల సహాయ ఆచార్యులు N.R.Ch. శ్రీకాంత్ ఆంగ్ల భాషపై అభ్యర్థులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో




పాల్గొన్న నిరుద్యోగులకు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. మల్లేశం పోటీ పరీక్షలపై ప్రామాణిక పుస్తకాలను బహుకరించారు. ములుగు ప్రాంతం నుండి గ్రూప్స్ కి సన్నద్ధం అయ్యే అభ్యర్థులకు కళాశాల అధ్యాపకులు తరగతులు నిర్వహించడానికి, మార్గదర్శకత్వం వహించడానికి సదా సిద్ధంగా ఉంటారని పేర్కొన్నారు. నిరుద్యోగులు కృషి చేసి గ్రూప్స్ ఉద్యోగాలు సాధించాలని కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.వి.ఎస్.ఉమా దేవి, డా.పి. నాగమణి, డా.పి.విజిత, డా.ఉదయ డా. ఎం. అనిల్ కుమార్, డా. శంకర్, శ్రీనివాస్, మౌలానా, రమేశ్ బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి యం. డి సర్వర్

### సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఛైర్మన్, సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్







ములుగు, మార్చి 13 (తీన్మార్ న్యూస్): అణగారిన వర్గాల, సాయుధ రైతాంగ, పీడిత ప్రజల విముక్తి కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి యం. డి సర్వర్ అని సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఛైర్మన్, సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు, బుధవారం కామ్రేడ్ యం. డి సర్వర్ 74వ జయంతి నిర్వహించారు. మండలంలోని రామచంద్రపూర్ గ్రామంలో సర్వర్ స్మారక స్థూపం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం తస్లీమా మాట్లాడుతూ నిరుపేదల అభ్యున్నతికి తన తండ్రి సర్వర్ చేసిన కృషి మరువలేనిదని, ఈ ప్రాంతంలో ఆయన చేసిన సేవలను ప్రజలు గొప్పగా చెప్పుకుంటుంటే ఎంతో గర్వంగా ఉందని తస్లీమా అన్నారు. ఈ కార్యక్రమంలో దొంతి రాంరెడ్డి, దొంతి ప్రతాప్ రెడ్డి, రాజిరెడ్డి,సాయిరెడ్డి, సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# త్రాగునీటి ఇబ్బందుల్లేకుండా చూడాలని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

గోవిందరావు పేట, మార్చి 13 (తీన్మార్ న్యూస్): త్రాగునీటి ఇబ్బందుల్లేకుండా ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుదవారం గోవిందరావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో త్రాగునీరు సరఫరాపై మండల స్థాయిసమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల వారీగా త్రాగునీరు సమస్యలపై వివరంగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వేసవి కాలము ఏప్రిల్, మే-2024 మాసంలలో ఎలాంటి మంచినీరు సమస్యలు రాకుండా చూడాలని ప్రత్యేక అధికారులను కార్యదర్శులను ఆదేశించినారు. అన్ని ఆబిటేషన్లలో మంచినీరు సరఫరా సరిగ్గా జరగాలని ఆదేశించినారు. అందుబాటులో ఉన్నటువంటి 15 ఫైనాన్స్ ఫండ్ ను త్రాగునీరు సమస్యలకు వినియోగించాలన్నారు. చేతిపంపులు వినియోగంలోకి వచ్చే విధంగా చూడాలన్నారు. ఇక్కడ కూడా మరమ్మతులు లేకుండా చేతి పంపులు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినారు. ముందస్తుగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించినారు. ఎక్కడైనా ఏమైనా మేజర్



సమస్యలు తలెత్తినచో తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశంలో సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ మిషన్ భగీరథ కే. మల్లేష్, ఈఈఎంబి ఇంట్రా సిహెచ్ సుభాష్, డిపిఓ స్వరూప రాణి, ఎంపీడీవో జి జవహర్ రెడ్డి, తాహాసిల్దార్ సృజన్ కుమార్, ఎంపీ ఓ సాజి దా బేగం, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ చంద్రకాంత్, సిహెచ్ మదు, గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# DSC (SGT) పోటీ పరీక్షకు ఉచిత శిక్షణ

### ఆసక్తి, అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం

### ప్రకటన విడుదల చేసిన బి.సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి

ములుగు, మార్చి 13 (తీన్మార్ న్యూస్): తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డిస్క్ (SGT) పోటీ పరీక్షకు సంనద్ధమయ్యే విద్యార్థిని విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలంగాణా రాష్ట్ర బి.సి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న (12) జిల్లాల స్టడీ సర్కిళ్లలో ఈ శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. శిక్షణ పొందగల అభ్యర్దులు ఈ నెల 22వ తేదిలోగా తమ దరఖాస్తులను www.tsbcstudycircle.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయనకోరారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్దుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.5.00 లక్షల లోపు ఉండాలని ఆయనతెలిపారు. రిజర్వేషన్ ప్రకారం సంబంధించి ఇంటర్మీడియట్, డైట్, టేట్ లో సంధించిన మార్కుల ఆధారంగా అభ్యరులను ఎంపిక చేయనున్నట్లు ఆయన వివరించారు. మరిన్ని వివరాలకు ఫోన్ .నెం: 0870-2571192, 040-24071178, 040-27077929 ద్వారా సంప్రదించాలని డి.శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగ కవయిత్రి మొల్లమాంబ జయంతి

### ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా అధ్యక్షులు చెల్పూరు రాజకుమార్

ములుగు, మార్చి 13 (తీన్మార్ న్యూస్): బుధవారం ఉదయం ములుగు జిల్లా కుమ్మర్ల సంఘం ఆధ్వర్యంలో తొలితెలుగు మహిళా కవయిత్రి కుమ్మర్ల ఆడపడుచు శ్రీ శ్రీ శ్రీ మొల్లమాంబ జయంతి సందర్బంగా ములుగు జిల్లా కమ్యూనిటీ హాల్ వద్ద జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు జిల్లా అధ్యక్షులు చెల్పూరు రాజకుమార్





హాజరై పూలమాల వేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నాంపల్లి కృష్ణ, జిల్లా అధ్యక్షులు, ఆషాడపు దేవందర్, జిల్లా వృత్తి సంగమ్ అధ్యక్షులు చెల్పూరి శంకర్, మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొని జయంతి ఉత్సవాలు విజయవంతం చేయడం జరిగింది.

# లోక్ అదాలత్ పై కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం

భువనగిరి జిల్లా ప్రతినిధి, మార్చి 13(తీన్మార్ న్యూస్): జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు ఈరోజు పోలీసు అధికారులతో ఈ నెలలో 16 వ తేది శనివారం రోజున నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ పై కోర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమములో న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీకి ఆమోద యోగ్యమైన కేసులను ఇప్పటికే 5000 పైగా గుర్తించి పరిష్కారం నిమిత్తం ప్రత్యేక లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల న్యాయమూర్తులు పరిష్కారానికై కృషి చేస్తున్నట్లు తెలిపి, పోలీసు అధికారులు ప్రత్యేక చర్యలను తీసుకొని పెండింగిలో ఉన్న రాజీకి ఆమోదమగు క్రిమినల్




కేసులను పరిష్కరించినట్లయితే జిల్లాలో అధిక పెండెన్సీ తగ్గించే విధంగా కృషి చేయాలని తద్వారా నేర తీవ్రత ఎక్కువ ఉన్న కేసులపై దృష్టి సారించవచ్చని తెలిపి తగు సూచనలు చేసారు. కక్షిదారులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శాంతి, స్నేహ శైలితో జీవనం సాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కె.మారుతి దేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి మరియు కార్యదర్శి కె.దశరథ రామయ్య, అదనపు డిసిపి లక్ష్మినారాయణ, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ ఎస్.సైదులు, భువనగిరి ఎసిపి రవికిరణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల నియామకాల్లో గందరగోళం..

## వెయ్యికి పైగా పోస్టులు మళ్లీ బ్యాక్‌లాగ్!

**పీజీటీ, టీజీటీ పోస్టుల్లోనే అత్యధికంగా..**
**3వేల మందికి ఒకటికి మించి ఉద్యోగాలు**
**ఖాళీల సంఖ్య మరింత పెరిగే అవకాశం**
**అవరోహణ క్రమం తప్పడంతోనే సమస్య**



హైదరాబాద్, మార్చి 12: అవరోహణ క్రమం పాటించకపోవడం వల్ల గురుకులాల నియామకాల్లో భారీగా బ్యాక్‌లాగ్‌లు ఏర్పడనున్నాయి. అపాయింట్‌మెంట్ లెటర్లు అందుకున్న అభ్యర్థులందరూ సంబంధిత సొసైటీల్లో రిపోర్ట్ చేస్తే ఈ బ్యాక్‌లాగ్‌ల సంఖ్య మరింతగా పెరిగే అవకాశమున్నది. తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ట్రిబ్) గురుకులాల్లోని పోస్టుల భర్తీ ప్రక్రియను అసమగ్రంగా చేపట్టిందని అభ్యర్థులు మండిపడుతున్నారు. రీలింక్విష్‌మెంట్‌పై ఇప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో పోస్టుల ఎంపికపై తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తమకు తీరని అన్యాయం వాటిల్లుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు.

**3 వేల మందికి ఒకటికి మించి పోస్టులు**

రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ గురుకులాల్లోని 9 క్యాటగిరీల్లో 9,210 పోస్టుల భర్తీ ప్రక్రియను ట్రిబ్ చేపట్టింది. ఇప్పటివరకు పీజీటీ 1,276, టీజీటీ 4,020, జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్, ఫిజికల్ డైరెక్టర్ 2,876, టీజీటీ స్కూల్ లైబ్రేరియన్ 434, స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ 275, ఇతర పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాలను ట్రిబ్ ఇటీవలే ప్రకటించింది. ఆయా సొసైటీలకు అప్పగిస్తూ అపాయింట్‌మెంట్ ఆర్డర్లను కూడా అందించింది. డీఎల్, జేఎల్ పరీక్షకు, పీజీటీ పోస్టులకు సమాన అర్హతలు ఉన్నాయి. చాలామంది అభ్యర్థులు పీజీటీతోపాటు, జేఎల్, డీఎల్ పరీక్షలకూ హాజరయ్యారు. పీజీటీ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల్లో అనేక మంది డీఎల్, జేఎల్ పోస్టులకూ ఎంపికయ్యారు. వీరిలో టీజీటీ పోస్టులకు సైతం పలువురు ఎంపికయ్యారు. ట్రిబ్ ప్రకటించిన జాబితా ప్రకారమే దాదాపు 3 వేల మందికిపైగా అభ్యర్థులు ఒకటికి మించి పోస్టులను సాధించినట్టు తెలుస్తున్నది. పదుల సంఖ్యలో అభ్యర్థులు పీజీటీతోపాటు జేఎల్, డీఎల్ పోస్టులకూ ఎంపికయ్యారు. టీజీటీ సాధించిన వారిలోనూ పీజీటీతోపాటు, జేఎల్ ఎంపికైన వారూ ఉన్నారు.

**డీఎల్, జేఎల్ పోస్టులకే మొగ్గు**

వారిలో చాలామంది పీజీటీ అభ్యర్థులు అంతకంటే ఉన్నతమైన డీఎల్, జేఎల్ పోస్టులకే మొగ్గు చూపారు. దీంతో 1,276 పీజీటీ పోస్టుల్లో సగానికిపైగా ఖాళీగా ఏర్పడినట్టు తెలుస్తున్నది. ఇక అదే పరిస్థితి 4,070 టీజీటీ పోస్టుల్లోనూ కనిపిస్తున్నది. ఒకటి మించి పోస్టులు సాధించిన 3వేల మంది ఏదో ఒక దానినే ఎంచుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో భారీగానే ఖాళీలు ఏర్పడే అవకాశమున్నది. ట్రిబ్ డిసెండింగ్ ఆర్డర్‌ను పాటించకపోవడంతో 1:2 జాబితాలోని అభ్యర్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. రిలిక్విష్‌మెంట్ విధానం అమలు చేస్తే గురుకుల పోస్టుల్లో మళ్లీ బ్యాక్‌లాగ్ పోస్టులు ఏర్పడే అవకాశం ఉండకపోయేది.

**1:2 జాబితా అభ్యర్థుల గోడు పట్టించుకోని సర్కారు**

రిలింక్విష్‌మెంట్ విధానాన్ని అమలు చేయాలని, రెండో జాబితాను ప్రకటించాలని గురుకుల అభ్యర్థులు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. నియామకాల కోసం ఏండ్ల తరబడి ఎదురు చూశామని, 1:2 జాబితాలోకి వచ్చినా తుది జాబితాలో చోటు దక్కలేదని, రీలింక్విష్‌మెంట్ విధానాన్ని అమలు చేస్తే తమలో ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు. ఇదే విషయమై అన్నివిధాలుగా, అన్ని వేదికలపై తమ గళాన్ని వినిపిస్తున్నారు. ప్రభుత్వ పెద్దలను కలిసి వినతిపత్రాలను అందజేసినా ఎలాంటి స్పందన రాలేదని పలువురు అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోస్టింగ్ ఆర్డర్ ఇచ్చేలోగానైనా రీలింక్విష్‌మెంట్ అమలు చేసేలా ట్రిబ్‌కు ఆదేశాలివ్వాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# 'పది' పరీక్షల నేపథ్యంలో కఠిన నిబంధనలు.. సెల్‌ఫోన్లు తీసుకెళ్తే సస్పెన్షనే..


**స్క్వాడ్, అధికారులొచ్చినా తనిఖీలు తప్పనిసరి**
**18 నుంచి పదో తరగతి వార్షిక పరీక్షలు**
**సమస్యల పరిష్కారానికి డయల్ 040 - 23230942**



హైదరాబాద్ : పదో తరగతి పరీక్షల నేపథ్యంలో సెల్‌ఫోన్ల వినియోగంపై అధికారులు కఠిన ఆంక్షలు విధించారు. ఈ నెల 18 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు జరుగుతాయి. ఈ సమయంలో పరీక్షాకేంద్రాలను 'నో సెల్‌ఫోన్' జోన్లుగా ప్రకటించారు. పరీక్ష సిబ్బంది, స్క్వాడ్ సహా ఇతర అధికారులందరికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఇక తనిఖీలకు వచ్చే అధికారులు, కలెక్టర్లు, పోలీస్, విద్యాశాఖ ఉన్నతాధికారులు సెంటర్లల్లోకి సెల్‌ఫోన్లు తీసు కెళ్లడాన్ని అనుమతించరు. వీరు తమ సెల్‌ఫోన్లను ఆరుబయటే పెట్టాల్సి ఉంటుంది. పోలీసులు తనిఖీలు చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తారు. ఒకవేళ ఎవరైనా ఈ నిబంధనలు ఉల్లంఘించి సెల్‌ఫోన్లతో విధులకు హాజరైతే వారిని సస్పెండ్‌చేస్తారు. పేపర్ లీకేజీలకు పాల్పడితే ఉద్యోగం నుంచి తొలగిస్తారు. నిరుడు పదో తరగతి ప్రశ్నపత్రాలు వాట్సాప్‌లలో ప్రత్యక్షంకావడం.. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నేపథ్యంలో ఎస్సెస్సీ బోర్డు ఈ నిర్ణయం తీసుకొన్నది.

కంట్రోల్ రూం.. ఈ ఏడాది పదోతరగతి వార్షిక పరీక్షలకు 5.08లక్షల మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు రాష్ట్రవ్యాప్తంగా 2,676 పరీక్షాకేంద్రాలను ఏర్పా టు చేశారు. పరీక్షల నిర్వహణ దృష్ట్యా రాష్ట్రస్థాయిలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఏమైనా సమస్యలుంటే 040 -23230942 నంబర్‌ను సంప్రదించవచ్చు. ఈ పరీక్షల నిర్వహణ దృష్ట్యా ఇప్పటికే 12 మంది ఉన్నతాధికారులను జిల్లాస్థాయి అబ్జర్వర్లుగా నియమించారు. విద్యార్థుల హాల్‌టికెట్లను ఇప్పటికే స్కూళ్లకు పంపించగా, విద్యార్థులు నేరుగా వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్‌చేసుకునే అవకాశాన్నిచ్చారు. విద్యార్థులు హాల్‌టికెట్ చూపిస్తే ఆర్టీసీ బస్సుల్లో పరీక్షాకేంద్రాల సమీప స్టేషన్ వరకు ఉచితంగా ప్రయాణించవచ్చు. ఇప్పటికే ఎస్సెస్సీ బోర్డు నామినల్‌రోల్స్, ఫొటో అటెండెన్స్ షీట్లు జిల్లాలకు చేర్చగా, తాజా గా ఓఎమ్మార్, ప్రశ్నపత్రాలు, సమాధానాల రాసే పేపర్లు, బుక్‌లెట్‌లను జిల్లాలకు పంపిస్తున్నది.

# కేంద్ర మంత్రిపై పరువునష్టం కేసు కొట్టివేత



లక్నో: కేంద్ర మంత్రి స్మృతి ఇరానీపై షూటర్ వర్తికా సింగ్ వేసిన పరువునష్టం పిటీషన్‌ను అలహాబాద్ హైకోర్టు కొట్టివేసింది. లక్నో బెంచ్ ఈ కేసులో తీర్పును ఇచ్చింది.

జర్నలిస్టులు వేసిన పిటీషన్‌కు కోర్టు స్పందిస్తూ, ఒకవేళ పిటీషనర్ కాంగ్రెస్ పార్టీకి చెందినా లేక గాంధీ ఫ్యామిలీకి చెందినా, అది పరువునష్టం కేసు కిందకు రాదు అని బెంచ్ పేర్కొన్నది. ఫయాజ్ ఆలమ్ ఖాన్‌కు చెందిన బెంచ్ ఈ తీర్పును ఇచ్చింది. మార్చ్ 5వ తేదీన వచ్చిన ఆ తీర్పును సోమవారం కోర్టు సైట్‌లో అప్‌లోడ్ చేశారు.

అంతర్జాతీయ షూటర్ వర్తికా సింగ్ .. సుల్తాన్‌పూర్‌లోని ఎంపీ, ఎమ్మెల్యే కోర్టులో పరువునష్టం కేసును ఫైల్ చేశారు. 2022, అక్టోబర్ 21వ తేదీన స్పెషల్ కోర్టు ఆ కేసును రద్దు చేసింది. అయితే ఎంపీ, ఎమ్మెల్యే కోర్టు ఆదేశాలను సవాల్ చేస్తూ పిటీషనర్ హైకోర్టును ఆశ్రయించారు. కేంద్ర మంత్రి పర్సనల్ సెక్రటరీ గురించి ఓ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ప్రశ్న వేసిన సమయంలో.. మంత్రి స్మృతి దానికి సమాధానం ఇస్తూ పిటీషనర్ కాంగ్రెస్ పార్టీ కీలుబొమ్మ అని, గాంధీ కుటుంబంతో ఆమెకు నేరుగా లింకులు ఉన్నట్లు ఆరోపించారు.

అయితే ఆ ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో ఎక్కడ కూడా పిటీషనర్ పేరును మంత్రి స్మృతి ఇరానీ ప్రస్తావించలేదని కోర్టు తెలిపింది. మంత్రి స్మృతి ఇరానీ ఆ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో కేవలం రాజకీయ పార్టీని విమర్శిస్తోందని, పిటీషనర్‌ను కించపరుచాలన్న ఉద్దేశం ఆమెకు లేదని బెంచ్ తన తీర్పులో పేర్కొన్నది.

# కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇంట్లో ఈడీ సోదాలు



న్యూఢిల్లీ: జార?ండ్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అంబా ప్రసాద్ ఇంట్లో ఇవాళ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు నిర్వహిస్తోంది.

రాంచీలో ఉన్న నివాసంలో కూడా తనిఖీలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. రాంచీతో పాటు మరికొన్ని చోట్ల ఉన్న ప్రదేశాల్లో సోదాలు జరుగుతున్నాయి.

హజారిబాగ్‌లో కూడా ఈడీ సోదాలు జరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

# ఉపాధి కల్పించి ఆదుకోవాలి..

- సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా
- కార్మికులు.. పోలీసులకు మధ్య వాగ్వాదం
- నాయకుల అరెస్టు, స్టేషన్‌కు తరలింపు
- స్టేషన్ వద్ద కార్మికుల నిరసన
- 14 నుంచి నిరాహార దీక్షల ప్రకటన
- సిరిసిల్లలో రోడ్డెక్కిన పవర్‌లూమ్ కార్మికులు



సిరిసిల్ల టౌన్: నేతన్నలకు పని కల్పించాలని, తక్షణమే ప్రభుత్వ ఆర్డర్లు ఇచ్చి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని నివారించాలని నేత కార్మికులు సోమవారం రోడ్డెక్కారు. పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కళాశాల మైదానం నుంచి అంబేద్కర్ చౌక్ వరకు ర్యాలీ చేపట్టి రోడ్డుపై బైటాయించారు. ఈ సందర్భంగా పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మూషం రమేష్, కూరపాటి రమేష్ మాట్లాడుతూ.. కొన్ని నెలల నుంచి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో కూరుకుపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి లేక పవర్‌లూమ్ కార్మికులు, ఆసాములు, వైపని, వార్పిన్ కార్మికులు, గుమస్తాలు, జాపర్లు, అనుబంధ రంగాల కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆకలితో అలమటిస్తున్నారన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే గతంలో మాదిరిగా నేతన్నల ఆత్మహత్యలకు దారి తీసే పరిస్థితి నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనా పట్టించుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వం బతుకమ్మ చీరలను ఉత్పత్తి చేయించిందని.. వాటికి సంబంధించిన బకాయిలు, యారన్ సబ్సిడీ బకాయిలు చెల్లించలేదని తెలిపారు. కేటీఆర్‌పై కోపంతో నేత కార్మికులను ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు.

బతుకమ్మ చీరలలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే యాజమాన్యాలతో చర్చలు జరిపి ఉపాధి కల్పించేందుకు చర్యలు చూపాలన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి ధర్నా విరమించాలని కోరగా.. కలెక్టర్ వచ్చి హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో కార్మికులకు పోలీసులకు మధ్య వాగ్వాదం నెలకొంది. చివరకు కూరపాటి రమేష్, మూషం రమేష్‌ను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దాంతో కోపోద్రిక్తులైన నేత కార్మికులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కరించాలని శాంతియుతంగా ధర్నా చేస్తున్న నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని పవర్‌లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోడం రమణ అన్నారు. అక్రమ అరెస్టులతో పారాటాన్ని ఆపలేరని, ఈ నెల 14నుంచి నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు.

కార్యక్రమంలో ఎలిగేటి రాజశేఖర్, అన్నల్దాస్ గణేష్, తంగళ్ళపల్లి ఆసాముల సంఘం అధ్యక్షుడు గోనె పరశురాములు, పవర్లూమ్ నాయకులు నక్క దేవదాస్, గుండు రమేష్, వార్పిన్ యూనియన్ నాయకులు సిరిమల్ల సత్యం, ఉడుత రవి, వైపని యూనియన్ నాయకులు కుమ్మరికుంట కిషన్, ఆడెపు సంపత్, శ్రీనివాస్, అశోక్, కుడిక్యాల కనకయ్య, మోర తిరుపతి, మల్లేశం, సురేష్, చంద్రకాంత్, శేఖర్, రాజమల్లు, సదానందం, రవీందర్, వేణు, రాజు, సంపత్, సతీష్ పాల్గొన్నారు.

# బైజూస్ ఆఫీసులు మూసివేత..!




సమస్యల్లో కూరుకుపోయిన ఎడ్టెక్ కంపెనీ బైజూస్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఆఫీసులన్నింటినీ మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఉద్యోగులందరూ అవసరమైన మేరకు ఇంటి నుంచే పని చేయాలని ఆదేశించారు. ఇన్వెస్టర్లతో వివాదంలో చిక్కుకున్న కంపెనీ దాదాపు 20 వేల మంది ఉద్యోగులకు జీతాలు చెల్లించడంలో చాలా ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఇప్పుడు ఖర్చును తగ్గించుకునేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. బైజూ బెంగళూరులోని IBC నాలెడ్జ్ పార్క్‌లో ఉన్న ప్రధాన కార్యాలయం మినహా దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఆఫీసులను మూసివేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఉద్యోగులందరూ వర్క్ ఫ్రం హెూం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. బైజూ ట్యూషన్ సెంటర్లు మాత్రమే పని చేస్తాయి. ఈ నిర్ణయం కంపెనీకి మేలు చేస్తుందని..డబ్బును ఆదా చేస్తుందని తెలిపింది. అంతకుముందు, బైజూ వ్యవస్థాపకుడు, CEO బైజు రవీంద్రన్ ఉద్యోగులకు ఫిబ్రవరి నెల జీతం మార్చి 10 లోపు వస్తుందని హామీ ఇచ్చారు.

అయితే జీతం చెల్లించడంలో కంపెనీ విఫలమైంది. ఉద్యోగులందరికీ పార్ట్ పేమెంట్ చేసినట్లు కంపెనీ ఆదివారం పేర్కొంది. బకాయి జీతాలు చెల్లించేందుకు ఉద్యోగులకు మరింత సమయం కావాలని కంపెనీ యాజమాన్యం లేఖ రాసింది.కొత్త బోర్డు ఏర్పాటుకు సంబంధించి ప్రస్తుతం బైజు రవీంద్రన్, కంపెనీకి చెందిన కొంతమంది వాటాదారుల మధ్య వివాదం నడుస్తోంది. ఈ వ్యవహారం కోర్టు వరకు వెళ్లింది. రైట్స్ ఇష్యూ నుండి వచ్చిన డబ్బును ఉపయోగించడాన్ని కోర్టు ప్రస్తుతం నిషేధించింది. కొంతకాలం క్రితం బైజు రవీంద్రన్, అతని కుటుంబ సభ్యులను బోర్డు నుండి తొలగించడానికి వాటాదారులు ఆమోదించారు. అయితే రవీంద్రన్ ఈ సమావేశం చట్టవిరుద్ధమని ప్రకటించారు. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌టి) ఫిబ్రవరి 27న జారీ చేసిన ఉత్తర్వుల్లో ఎడ్టెక్ కంపెనీ రైట్స్ ఇష్యూ నుండి వచ్చిన డబ్బును ప్రస్తుతానికి ఎస్క్రో ఖాతాలో ఉంచాల్సి ఉంటుందని పేర్కొంది. కంపెనీ మేనేజ్‌మెంట్, నలుగురు పెద్ద పెట్టుబడిదారుల మధ్య వివాదం పరిష్కారమయ్యే వరకు ఈ డబ్బు ఉపయోగించడానికి వీల్లేదు.

# పంటలకు నీరు విడుదల చేయాలని రాస్తారోకో

- జాతీయ రహదారిపై స్తంభించిన రాకపోకలు
- ఇరిగేషన్ డీఈఈ హామీతో విరమణ



నంగునూరు: అక్కెనపల్లి పెద్ద వాగు లోకి రంగనాయక్ సాగర్ కుడి కాలువ నుంచి సాగు నీరు విడుదల చేసి పంట పొలాలను రక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ క్రాసింగ్ వద్ద సిద్దిపేట-హన్మకొండ జాతీయ రహదారి పై బైటాయించి రాస్తారోకో చేపట్టారు.

వాగు అవతలి గ్రామాలైన అక్కెనపల్లి, ఘనపూర్ చెందిన సుమారు 50 మంది రైతులు ఆందోళనకు దిగారు. సాగు చేసిన పంటలకు సంబంధిత అధికారులు తక్షణమే సాగు నీరు అందించి పంట పొలాలను కాపాడి, ఆదుకోవాలని నినాదాలు చేశారు. సాగు చేసిన పంటలు ఎండుముఖానికి చేరుకున్నాయని రెండు రోజుల్లో సాగు నీరు అందకుంటే పంటలు పూర్తిగా ఎండిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి పెద్దవాగు లోకి సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో వల్ల వాహనాలు ఆగిన విషయం తెలుసుకున్న రాజగోపాల్ పేట ఎస్ఐ భాస్కర్ రెడ్డి అక్కడికి చేరుకొని రైతులకు నచ్చజెప్పి నప్పటికి రైతులు భీష్మించుకుని కూర్చున్నారు.

విషయాన్ని ఎస్ఐ భాస్కర్ రెడ్డి సంబంధిత ఇరిగేషన్ డిఈఈ చంద్రశేఖర్ కు అందించగా సంఘటన స్థలానికి చేరుకుని రైతులకు సాగునీరు అందిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకోను విరమించారు. సుమారు 25 నిమిషాల పాటు రాస్తారోకో చేపట్టడంతో రహదారి పై వాహనాలు నిలిచి పోయాయి.

మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, నంగునూరు సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్ రైతులకు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో రైతులు నాగేందర్, సత్యనారాయణ రెడ్డి, విజేందర్ రెడ్డి, వెంకట్ రాంరెడ్డి, సుధాకర్, యాదగిరి, సదానందం, శ్రీనివాస్, రవీందర్ పాల్గొన్నారు.

# హర్యానా కొత్త సీఎంగా నయాబ్ సింగ్ సైనీ

హరియాణాలో కొత్త ప్రభుత్వం కొలువుదీరనుంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నాయబ్ సింగ్ సైనీని ఎన్నుకున్నారు ఎమ్మెల్యేలు. ప్రస్తుతం కురుక్షేత్ర ఎంపీగా ఉన్నారు సైనీ. ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ సీఎం పదవికి రాజీనామా చేయడంతో రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.

దీంతో కొత్త ముఖ్యమంత్రి ఎవరనే దానిపై పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఈ క్రమంలో బీజేఎల్పీ సమావేశం నిర్వహించగా.. పలువురు నేతల పేర్లు తెరపైకి వచ్చాయి. చివరకు నాయబ్ సైనీ వైపు అధిష్ఠానం మొగ్గుచూపింది. ఓబీసీ వర్గానికి చెందిన సైనీ 1996లో భాజపాలో తన ప్రస్థానాన్ని మొదలుపెట్టారు. పార్టీలో పలు పదవులు చేపట్టారు. 2014లో నారాయణ్‌గఢ్ నుంచి ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2016లో రాష్ట్ర మంత్రి బాధ్యతలు చేపట్టారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కురుక్షేత్ర స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిపై ఏకంగా 3.83లక్షల మెజార్టీతో విజయం సాధించారు.

గతేడాది అక్టోబరులో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. హరియాణా ఓబీసీల్లో సైనీల జనాభా దాదాపు 8 శాతం ఉంటుంది. ఈ క్రమంలోనే వచ్చే లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నాయబ్‌కు రాష్ట్ర పగ్గాలు అప్పగించినట్లు తెలుస్తోంది.

అంతకుముందు సీఎం పదవికి ఖట్టర్ రాజీనామా చేశారు. సంకీర్ణ ప్రభుత్వంలోని మిత్ర పక్షం జేజేపీతో విభేదాలు తలెత్తడం వల్ల ఆయన అధికార పీఠం నుంచి దిగిపోయారు. మరోవైపు వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఖట్టర్ బరిలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. కర్నాల్ ఎంపీ స్థానం నుంచి ఖట్టర్ పోటీ చేసే అవకాశాలున్నట్లు సమాచారం.



# భారత్‌లో తగ్గనున్న వ్యవసాయ కూలీల ఉత్పాదకత



దిల్లీ: వాతావరణ మార్పుల వల్ల ఈ శతాబ్దం చివరినాటికి భారత్, పాకిస్థాన్ వంటి దేశాల్లో వ్యవసాయ కూలీల ఉత్పాదకత 40 శాతం మేర పడిపోవచ్చని అమెరికా పరిశోధకుల అధ్యయనం తేల్చింది. దీనివల్ల అంతర్జాతీయ ఆహార భద్రతకు ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించింది. ఆగ్నేయాసియా, దక్షిణాసియా, పశ్చిమ, మధ్య ఆఫ్రికా, దక్షిణ అమెరికాలోని ఉత్తర భాగంలో శారీరక శ్రమ సామర్థ్యం 70 శాతానికి తగ్గుతుందని తెలిపింది. "వాతావరణ మార్పుల వల్ల పంట దిగుబడులు తగ్గుతాయని కొన్ని విశ్లేషణలు చెబుతూనే ఉన్నాయి. దీనివల్ల ఆహార భద్రత సవాళ్లు మరింత తీవ్రమవుతాయి. కానీ, పంటలు, పశువులతోపాటు వ్యవసాయ కూలీలపైనా దీని ప్రభావం ఉంటుంది. విత్తనాలు నాటడం నుంచి కోతల వరకూ వీరి సేవలు అవసరం. తీవ్రస్థాయి వేడి వల్ల వీరు ఇబ్బందులపాలవుతారు. ఫలితంగా పొలాల్లో పనిచేసే సామర్థ్యం వారికి తగ్గుతుంది" అని పరిశోధనకు నాయకత్వం వహించిన గెరాల్డ్ నెల్సన్ తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో.. ఆసక్తి ఉన్నప్పటికీ కూలీలు పనిచేయలేని పరిస్థితి ఉంటుందన్నారు. దీనివల్ల అదే పనిచేయడానికి అదనపు కూలీలు అవసరమవుతారని పేర్కొన్నారు. ఒకవేళ అంత సంఖ్యలో మనుషులు లభ్యం కాని పరిస్థితులు ఉంటే రైతులు తమ సాగు విస్తీర్ణాన్ని తగ్గించుకోవాల్సి వస్తుందన్నారు. శారీరక శ్రమ సామర్థ్యం (పీడబ్ల్యూసీ)పై కంప్యూటేషనల్ నమూనాలను ఉపయోగించి ఈ అధ్యయనాన్ని నిర్వహించారు.

## మూడు నెలలుగా వణుకుతోన్న గాజా..

# 25వేలు దాటిన మరణాలు



హమాస్ మిలిటెంట్ల అంతమే లక్ష్యంగా గాజాపై ఇజ్రాయెల్ చేస్తోన్న దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. మూడున్నర నెలలుగా సాగుతోన్న ఈయుద్ధంలో ఇప్పటివరకు 25 వేల మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందినట్లు గాజా ఆరోగ్య విభాగం వెల్లడించింది. గత 24 గంటల వ్యవధిలో 178 మంది మరణించగా.. 300 మంది తీవ్ర గాయాలపాలైనట్లు తెలిపింది. బాధితుల్లో ఎక్కువ మంది మహిళలు, చిన్నారులే ఉన్నట్లు ఐక్యారాజ్య సమితి పేర్కొంది. 'అక్టోబర్ 7 నుంచి ఇప్పటి వరకు 25,105 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. మరో 62,681 మంది గాయాలపాలయ్యారు. అనేక ప్రాంతాల్లో శిథిలమైన భవనాల కింద ఎంతో మంది చిక్కుకుపోయారు. వారు విషమ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు' అని గాజా ఆరోగ్య విభాగం అధికార ప్రతినిధి అష్రాఫ్ అల్-కిద్రా పేర్కొన్నారు. చనిపోయిన వారిలో హమాస్ మిలిటెంట్లు, సాధారణ పౌరులు ఎంతమంది ఉన్నారనే విషయాన్ని వెల్లడించలేదు. అయితే, ఇజ్రాయెల్ సైన్యం ప్రకారం దాదాపు 9వేల మంది హమాస్ మిలిటెంట్లు హతమైనట్లు సమాచారం. అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదుల మెరుపుదాడితో ఇజ్రాయెల్ ఉలిక్కిపడింది. ఆ ఘటనలో 1200 మంది ప్రాణాలు కోల్పోయారు. అనంతరం ఇజ్రాయెల్ సైన్యం మొదలు పెట్టిన ప్రతిదాడులతో గాజా విలవిలలాడుతోంది. 85శాతం గాజావాసులు తమ నివాసాలను వదిలిపెట్టి పోయారు. ఐరాస శరణార్థి శిబిరాల్లో లక్షల మంది తలదాచుకుంటున్నారు. 23లక్షల గాజా వాసుల్లో మూడోవంతు ఆకలితో అలమటిస్తున్నట్లు ఐక్యరాజ్యసమితి పేర్కొంది. వేల సంఖ్యలో ప్రాణనష్టం జరిగిపోయినప్పటికీ.. ఇప్పట్లో యుద్ధం ముగిసే అవకాశం కనిపించడం లేదు.

## ఇజ్రాయెల్‌కు భారీ షాక్..

# సైన్యంపై హమాస్ ఆర్‌పీజీ లాంచర్



హమాస్‌తో జరుగుతోన్న పోరులో తాజాగా ఇజ్రాయెల్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. హమాస్ మిలిటెంట్లు ఆర్‌పీజీ లాంచర్‌ను ప్రయోగించడంతో 24 మంది సైనికులు మృతి చెందినట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. సెంట్రల్ గాజాలో రెండు భవనాలను కూల్చేందుకు సైనికులు పేలుడు పదార్థాలను అమర్చుతుండగా.. సమీపంలోని ట్యాంక్‌పైకి హమాస్ గ్రనేడ్‌ను ప్రయోగించింది. దాని ధాటికి మందుగుండు పేలిపోయింది. ఆ భవనాలు సైనికులపై కుప్పకూలాయి. యుద్ధం మొదలైన తర్వాత ఈ స్థాయిలో ప్రాణనష్టం సంభవించడం ఇదే తొలిసారి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రస్తుత దుర్ఘటనతో యుద్ధం నిలిపివేయాలంటూ బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వంపై బాధితుల కుటుంబాల నుంచి మరింత ఒత్తిడి పెరగనుందని తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. ఈ దాడికి కొన్ని గంటల ముందు గాజాలోని ఖాన్ యూనిస్‌లో ఇజ్రాయెల్ సైన్యం జరిపిన దాడిలో 50 మంది పాలస్తీనా వాసులు మృతి చెందారు. రెండు వర్గాల మధ్య పోరులో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా ఇజ్రాయెల్ చర్యలు తీసుకోవాలని అమెరికా పిలుపునిచ్చింది. ఈ యుద్ధంతో గాజాలోని 85 శాతం ప్రజలు తమ సొంతప్రాంతాలను వీడాల్సి వచ్చింది. ప్రతి నలుగురిలో ఒకరు ఆకలితో అలమటిస్తున్నారని ఐరాస గణాంకాలు వెల్లడించాయి. అక్టోబర్ ఏడున హమాస్ ఉగ్రదాడి జరిపి, సుమారు 240 మందిని తన చెరలో బంధించింది. ప్రపంచదేశాల ప్రయత్నాలతో వారిలో కొందరు విడుదల కాగా.. దాదాపు 100 మంది బందీలుగానే ఉన్నారు. వారు విడుదలయ్యే వరకు, హమాస్‌పై వరకు ఈ యుద్ధం కొనసాగుతుందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు చెప్తున్నారు. కాగా, హమాస్ చెరలో ఉన్న బందీల బంధువులు సోమవారం ఇజ్రాయెల్ పార్లమెంటును ముట్టడించారు. ఆర్థిక కమిటీ సమావేశం జరుగుతుండగా ఒక్కసారిగా దూసుకొచ్చారు. అక్కడ బందీలు మరణిస్తుంటే మీరు ఇక్కడ కూర్చోవడానికి వీల్లేదని నిరసన వ్యక్తంచేశారు.

## 184 మంది మయన్మార్

# సైనికులను వెనక్కి పంపిన భారత్



అంతర్యుద్ధం కారణంగా అట్టుడుకుతున్న మయన్మార్ నుంచి భారీగా సైనికులు భారత్‌లోకి చొరబడుతున్నారు. కొన్నాళ్ల క్రితం మిజోరంలోకి ప్రవేశించిన 184 మంది సైనికులనుభారత్ వెనక్కి పంపింది. ఈ విషయాన్ని అస్సాం రైఫిల్స్ వెల్లడించింది. మరో 92 మందిని నేడు మయన్మార్‌కు పంపిస్తామని తెలిపింది. గత వారం అరాకన్ ఆర్మీ సాయుధులు మయన్మార్ సైనిక క్యాంప్‌పై దాడి చేశారు. దీంతో మొత్తం 276 మంది అక్కడి సైనికులు భారత్‌లో చొరబడ్డారు. ఇందుకోసం వారు భారత్-మయన్మార్-బంగ్లాదేశ్ కూడలిలోని బందూక్‌బంగా గ్రామాన్ని వాడుకున్నారు. ఇది దక్షిణ మిజోరంలో ఉంది. వీరి వద్ద ఆయుధాలు, మందుగుండు సామగ్రి కూడా ఉన్నాయి. వీరు నేరుగా పర్వాలోని అస్సాం రైఫిల్స్ క్యాంప్‌లో లొంగిపోయారు. నాటి నుంచి అస్సాం రైఫిల్స్ వారి బాగోగులు చూసుకుంటోంది. వీరిని శనివారం ఆయిజోల్‌కు తరలించారు. అక్కడి లెంగ్‌పుయ్ ఎయిర్ పోర్టు నుంచి మయన్మార్‌కు పంపించారు. ఈ గ్రూపులో కర్నల్, 36 మంది ఆఫీసర్లు, 240 మంది జవాన్లు ఉన్నారు. 2021 నుంచి మయన్మార్‌లో కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. ఇక్కడ ప్రజా ప్రభుత్వాన్ని సైన్యం కూలదోయడంతో అంతర్యుద్ధానికి బీజం పడింది. 'త్రీబ్రదర్‌హుడ్ అలయన్స్' భారీ ఎత్తున సైన్యంపై దాడులు మొదలుపెట్టింది. ఇందులో మయన్మార్ జాతీయ ప్రజాస్వామ్య కూటమి సైన్యం (ఎంఎన్‌డీఏఏ), టాంగ్ జాతీయ విమోచన సైన్యం(టీఎన్‌ఎల్‌ఏ), అరాకన్ ఆర్మీ(ఏఏ) భాగస్వామ్య పక్షాలుగా ఉన్నాయి. దేశంలో అత్యంత శక్తిమంతమైన సాయుధ తిరుగుబాటు సంస్థలుగా వీటికి పేరుంది. ఇవి కీలక పట్టణాలను స్వాధీనం చేసుకొని సమాంతర ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్నాయి. వీరి దాడులు తట్టుకోలేక వందల మంది సైనికులు భారత్‌లోకి చొరబడుతున్నారు.

# అమెరికాలోని రెండు పాఠశాలల్లో హిందీ




పాఠశాలల్లో హిందీని ప్రపంచ భాషగా ప్రవేశపెట్టడంపై కాలిఫోర్నియాలోని భారతీయ అమెరికన్ల ఆకాంక్ష ఎట్టకేలకు నెరవేరింది. అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో రెండు ప్రభుత్వ పాఠశాల పాఠ్య ప్రణాళికలో హిందీని ప్రపంచ భాషగా చేర్చారు. అక్కడి హొర్నర్ మిడిల్ స్కూల్, ఇర్వింగ్టన్ హైస్కూల్‌లో 2024-25 విద్యా సంవత్సరం నుంచి పాఠ్యప్రణాళికలో ప్రయోగాత్మకంగా హిందీని ప్రవేశపెట్టాలని అక్కడి బోర్డు ఈ నెల 17న నిర్ణయించింది. కాలిఫోర్నియా రాష్ట్ర విద్యా సంస్థల్లో హిందీ భాషను ప్రవేశపెట్టడం ఇదే తొలిసారి. ఈ నిర్ణయాన్ని అక్కడి భారతీయ అమెరికన్లు స్వాగతించారు.

## ఆస్ట్రేలియా 'గోల్డెన్ వీసాలు' ఇక బంద్..

# భారతీయులపై ప్రభావమెంత..




ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పెట్టుబడులకు కీలకమైన 'గోల్డెన్ వీసా'ల జారీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ వీసా ప్రోగ్రామ్ ఆశించిన ఆర్థిక ఫలితాలను ఇవ్వట్లేదని ఆ దేశ హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీని స్థానంలో వృత్తి నిపుణులకు ఇచ్చే వీసాలను పెంచనున్నట్లు తెలిపింది. విదేశాలకు చెందిన సంపన్న పెట్టుబడిదారులు కొన్నేళ్ల పాటు తమ దేశంలో నివసించేందుకు వీలుగా ఈ గోల్డెన్ వీసాలను జారీ చేస్తుంటారు. ఆస్ట్రేలియా నిబంధనల ప్రకారం.. కనీసం 5 మిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేవారు ఈ వీసాతో ఐదేళ్ల పాటు అక్కడ ఉండొచ్చు. విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించేందుకు 2012లో ఈ ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. హోంశాఖ గణాంకాల ప్రకారం.. ఇప్పటివరకు దాదాపు లక్ష మంది ఈ ప్రోగ్రామ్ కింద ఆస్ట్రేలియాలో రెసిడెన్సీ దక్కించుకున్నారు. ఇందులో 85శాతం చైనా మిలియనీర్లే కావడం గమనార్హం. అయితే, గత కొన్నేళ్లుగా ఈ స్కీమ్‌పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ వీసా ప్రోగ్రామ్‌ను దుర్వినియోగం చేసి కొందరు విదేశీయులు అక్రమ సంపదను తరలిస్తున్నారనే వాదనలున్నాయి. దీంతో వీటి జారీని రద్దు చేస్తున్నట్లు హోంమంత్రి క్లేర్ ఓ నీల్ తమ ప్రకటనలో వెల్లడించారు. వీటి స్థానంలో వృత్తి నిపుణులకు మరిన్ని ఎక్కువ వీసాలు జారీ చేయడంపై తమ ప్రభుత్వం దృష్టి సారించనుందని తెలిపారు. ఇప్పటికే కెనడా, బ్రిటన్, సింగపూర్ వంటి దేశాలు కూడా ఈ తరహా వీసా స్కీమ్‌లను రద్దు చేశాయి. ఆస్ట్రేలియా నిర్ణయం భారతీయులపై తక్కువ ప్రభావమే చూపించనుందని నిపుణులు చెబుతున్నారు. 2022 వరకు ఉన్న గణాంకాలను పరిశీలిస్తే.. ఈ దేశంలో అమెరికా, యూకే దేశస్థులు ప్రధాన పెట్టుబడిదారులుగా ఉన్నారు. ఆ తర్వాత బెల్జియం, జపాన్, సింగపూర్ వంటి దేశాలున్నాయి. మొత్తం విదేశీ పెట్టుబడుల్లో భారత్ 17వ స్థానంలో ఉంది. ఇక, వృత్తి నిపుణులను పెంచుకోవాలని ఆస్ట్రేలియా భావిస్తోంది. విదేశీ విద్యార్థుల కోసమూ ప్రత్యేక వీసా ప్రోగ్రామ్‌లు తీసుకురావాలని భావిస్తోంది. ఈ పరిణామాలు నైపుణ్యం గల భారత యువతకు ప్రయోజనకరమేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## హీరో నుంచి ఖరీదైన బైక్.. మేవ్రిక్ 440 విశేషాలివీ..!



గత కొన్ని రోజులుగా ఊరిస్తున్న మేవ్రిక్ 440 మోటార్ సైకిల్‌ను ఎట్టకేలకు హీరో మోటోకార్ప్ఆవిష్కరించింది.హీరో వరల్డ్ పేరిట నిర్వహించిన ఈవెంట్‌లో మంగళవారం ఈ బైక్‌ను పరిచయం చేసింది. హీరో ఇప్పటివరకు లాంచ్ చేసిన వాటిలో ఇదే ఖరీదైన బైక్ కానుంది. దీంతోపాటు హీరో ఎక్స్‌ట్రీమ్‌లో 125సీసీ బైక్‌ను కూడా లాంచ్ చేసింది. హీరో మేవ్రిక్ 440 బుకింగ్స్ ఫిబ్రవరిలో ప్రారంభం కానున్నాయి. బైక్ ధర సైతం అదే సమయంలో వెల్లడించనున్నారు. దీని ధర సుమారు రూ.2.49 లక్షలు (ఎక్స్‌షోరూమ్) ఉండొచ్చని అంచనా. ఏప్రిల్ నుంచి డెలివరీలు ప్రారంభం కానున్నాయి. గతేడాది హీరో- హార్లే భాగస్వామ్యంలో వచ్చిన హార్లేడేవిడ్‌సన్ ఎక్స్ 440 ప్లాట్‌ఫామ్‌పైనే కొత్త మేవ్రిక్ 440ని తీసుకొచ్చారు. ఈ బైక్ ఫీచర్ల విషయానికొస్తే.. అతిపెద్ద ఫ్యూయల్ ట్యాంక్, సింగిల్ పీస్ లాంగ్ సీట్, హెచ్ ఆకారంలో కూడిన ఎల్‌ఈడీ డీఆర్‌ఎల్స్, వృత్తాకారంలో చిన్నపాటి ఇండికేటర్లను ఇచ్చారు. వెనక భాగం మాత్రం హార్లే డేవిడ్‌సన్ ఎక్స్440 మాదిరిగానే ఉంది. ముందువైపు టెలిస్కోపిక్ సస్పెన్షన్, వెనకవైపు డ్యూయల్ షాకర్స్ ఇచ్చారు. రెండువైపులా డిస్క్‌బ్రేక్ ఇచ్చారు. డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, స్మార్ట్‌ఫోన్‌కు కనెక్ట్ చేసుకునేందుకు వీలుగా బ్లూటూత్ కనెక్టవిటీ, కాల్/ టెక్ట్స్ నోటిఫికేషన్ అలర్ట్స్, టర్న్ బై టర్న్ నావిగేషన్ సిస్టమ్ ఇందులో ఉన్నాయి. హార్లే డేవిడ్‌సన్ తరహాలో ఇందులోనూ 440 సీసీ ఆయిల్ కూల్డ్ సింగిల్ సిలిండర్ ఇంజిన్ అమర్చారు. 6 స్పీడ్ గేర్‌బాక్స్ ఉంది. ఈ ఇంజిన్ 36 ఎన్‌ఎం పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుందని కంపెనీ చెబుతోంది. ఈ20 పెట్రోల్‌కు సపోర్ట్ చేస్తుంది. ఈ బైక్ ట్రయంఫ్ స్క్రాంబ్లర్ 400, స్పీడ్ 400, హార్లే ఎక్స్440, రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్, క్లాసిక్ 350, హోండా సీబీ 350 బైక్స్‌కు గట్టి పోటీ ఇవ్వనుంది. హీరో వరల్డ్ వేదికగా 125సీసీ సెగ్మెంట్‌లో హీరో మోటోకార్ప్ ఎక్స్‌ట్రీమ్ 125ఆర్‌ను ఆవిష్కరించింది. ఇది ఇంజిన్ బ్యాలెన్సర్ టెక్నాలజీపై (%జుదీ%) ఈ బైక్‌ను తీసుకొచ్చినట్లు తెలిపింది. ఈ కొత్త టెక్నాలజీ స్మూత్ పవర్, ఇన్‌స్టంట్ టార్క్‌ను విడుదల చేస్తుందని పేర్కొంది. కొత్త ఎక్స్‌ట్రీమ్ బ్లూ, ఫైర్‌స్టార్మ్ రెడ్, స్టాలియన్ బ్లాక్ రంగుల్లో ఐబీఎస్, ఏబీఎస్ వేరియంట్లలో లభిస్తుంది. ఫిబ్రవరి 20 నుంచి ఇది అందుబాటులోకి రానుంది. దీని ధరను రూ.95వేలు (ఎక్స్‌షోరూమ్ దిల్లీ)గా నిర్ణయించారు.

## బాస్మతి పంట భారత్ కి ఎలా వచ్చిందో తెలుసా..



ప్రపంచంలోనే అత్యుత్తమ బియ్యంగా బాస్మతి ఎంపికైంది. ఫుడ్ అండ్ ట్రావెల్ గైడ్ టేస్ట్ అట్లాస్ 2023-24 సంవత్సరానికి ప్రపంచంలోనే అత్యుత్తమ బియ్యం జాబితాను విడుదల చేసింది. ఇందులో బాస్మతి మొదటి స్థానంలో, ఇటలీకి చెందిన అర్బోరియో రెండో స్థానంలో, పోర్చుగల్‌కు చెందిన కరోలినా రైస్ మూడో స్థానంలో ఉన్నాయి. బాస్మతి వాసన, రుచి, పెద్ద గింజలు ఉన్నప్పటికీ, ఇది గ్లూటెన్ రహితంగా కూడా ఉంటుంది. భారతీయ బాస్మతిలో ఎక్కువ ఫైబర్ ఉంటుంది. పులావ్ అయినా, బిర్యానీ అయినా, బాస్మతి భారతీయులకు ఎప్పుడూ ఇష్టమైనదే. భారతదేశం ప్రపంచవ్యాప్తంగా బాస్మతి బియ్యాన్ని సరఫరా చేస్తుంది. అలాగే పాకిస్తాన్‌లో కూడా బాస్మతీని సాగు చేస్తుంది. అయితే ఎగుమతి పరంగా భారతదేశం మొదటి స్థానంలో ఉంది. ఇదిలా ఉంటే 2021లో రక్షిత భౌగోళిక సూచిక ట్యాగ్ కోసం భారతదేశం యూరోపియన్ యూనియన్‌కు దరఖాస్తు చేసినప్పుడు, పాకిస్తాన్ నిరసన ప్రకటించింది. ట్యాగ్ లభిస్తే తమ మార్కెట్‌ను కోల్పోతామని పాకిస్థాన్ భయపడింది. బాస్మతిని ఎగుమతి చేయడం ద్వారా భారతదేశం ప్రతిసంవత్సరం 6.8 బిలియన్ డాలర్లను సంపాదిస్తుంది. కానీ పాకిస్తాన్ మాత్రం 2.2 బిలియన్ డాలర్లు మాత్రమే సంపాదిస్తుంది. సంస్కృత పదాలు వాస్, మయాప్ నుంచి బాస్మతి పేరు వచ్చింది. వాస్ అంటే సువాసన, మయాప్ అంటే లోతు. అయితే ఇందులో వాడిన మతి అనే పదానికి రాణి అనే అర్థం కూడా ఉంది. అందుకే దీనిని సువాసనల రాణి అని పిలుస్తారు. విశేషమేమిటంటే సువాసనకు పేరుగాంచిన దీన్ని తయారు చేసిన వెంటనే ఆ వాసన పరిసరాలకు చేరుతుంది. హిమాలయాల దిగువ ప్రాంతంలోని ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, జమ్మూకాశ్మీర్‌లలో బాస్మతిని ఎక్కువగా పండిస్తారు. అయితే పురాతన భారతదేశంలో కూడా బాస్మతిని పండించినట్లు చరిత్ర చెబుతుంది. ఆహారం పై రాసిన ఆరోమాటిక్ రైసెస్ అనే పుస్తకం ప్రకారం, హరప్పా - మొహెంజొదారో త్రవ్వకాలలో కూడా దీనికి సంబంధించిన ఆధారాలు లభించాయని చెబుతున్నారు. పెర్షియన్ వ్యాపారులు వ్యాపారం కోసం భారతదేశానికి చేరుకున్నప్పుడు, వారు తమతో పాటు అనేక రకాల సుగంధ బియ్యాన్ని తీసుకువచ్చారని చరిత్ర చెబుతుంది. భారతీయ వ్యాపారులు 1766లో మధ్య ప్రాచ్య దేశాలకు బియ్యాన్ని ఎగుమతి చేయడం ప్రారంభించినట్లు అనేక చరిత్ర పుస్తకాల్లో రచించారు. బాస్మతి భారతదేశంలో మాత్రమే కాకుండా పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లో కూడా సాగు చేస్తారు. సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, యమత్ వంటి అనేక దేశాలకు భారతదేశం గరిష్టంగా బాస్మతి బియ్యాన్ని ఎగుమతి చేస్తోంది. బాస్మతిని దాని సువాసన ద్వారా కూడా గుర్తించవచ్చు. బాస్మతి ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ బాస్మతి బియ్యం అసలైనదో కాదో నిర్ణయిస్తుంది. అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రకారం, 6.61 మిమీ పొడవు, 2 మిమీ మందం ఉన్న బియ్యాన్ని బాస్మతిగా వర్గీకరించారు. కానీ దాని పేరు కూడా రాష్ట్రాల ప్రాతిపదికన పెట్టారు. ఉదాహరణకు, డెహ్రాడూన్‌లో పండించే డెహ్రాడూన్ బాస్మతి అని పిలుస్తారు. అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రకారం, భారతదేశంలో బాస్మతిలో చాలా రకాలు ఉన్నాయి. ఇందులో బాస్మతి 217, బాస్మతి 370, టైప్ 3 (డెహ్రాడూన్ బాస్మతి), పంజాబీ బాస్మతి 1, పూసా బాస్మతి 1, కస్తూరి, హర్యానా బాస్మతి 1, మహి సుగంధ్, తారావోరి బాస్మతి 19 / కర్నాల్ లోకల్), రణబీర్ బాస్మతి, బాస్మతి 386 ఉన్నాయి.

## అమెరికాను వణికిస్తున్న మంచు తుఫాను.. 50 మంది మృతి

ఈ శీతాకాలంలో అగ్రరాజ్యం అమెరికాను మంచు తుఫాను వణికిస్తోంది. గత వారం రోజులకుపైగా అక్కడ భారీగా ఎడతెరిపిలేని మంచు కురుస్తోంది. రహదారులపై దట్టమైన మంచు పేరుకుపోయింది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అమెరికాలోని పలు రాష్ట్రాల్లో ఈ శీతాకాలపు తుఫాను కారణంగా పదుల సంఖ్యలో మరణాలు సంభవించినట్లు యూఎస్ మీడియా శుక్రవారం వెల్లడించింది. వాతావరణ ప్రతికూల పరిస్థితులు కారణంగా సుమారు 50 మందికిపైగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపింది . శీతల ఉష్ణోగ్రతలు, చలి గాలులు, దట్టమైన మంచు పేరుకుపోయిన రహదారులపై జరిగిన ఘోర ప్రమాదాల కారణంగా ఈ మరణాలు నమోదైనట్లు పేర్కొంది. టేనస్సీ రాష్ట్రంలో 14 వాతావరణ సంబంధిత మరణాలు నమోదైనట్లు ఆ రాష్ట్ర ఆరోగ్య విభాగం వెల్లడించింది. అదేవిధంగా.. మక్కా తీర్థయాత్రకు వెళ్లి తిరిగి వస్తున్న ఐదుగురు మహిళలు మంగళవారం పెన్సిల్వేనియా హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు పోలీసులు తెలిపారు. కెంటుకీలో కూడా ఐదు మరణాలు సంభవించినట్లు ఆ రాష్ట్ర గవర్నర్ ఆండీ బెషీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇక ఒరెగాన్ రాష్ట్రంలో మంచు తుఫాను సమయంలో విద్యుత్ పవర్ లైన్ ఆగి ఉన్న కారుపై పడటంతో విద్యుదాఘాతానికి గురై ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు పోర్ట్‌ల్యాండ్ నగర అగ్నిమాపక విభాగం తెలిపింది. ఇల్లినాయిస్, కాన్సాస్, న్యూ హాంప్‌షైర్, న్యూయార్క్, విస్కాన్సిన్, వాషింగ్టన్ తదితర రాష్ట్రాల్లో కూడా మరణాలు నమోదైనట్లు యూఎస్ మీడియా వెల్లడించింది.మధ్య పశ్చిమ ప్రాంతంలో మంచు తుఫాను ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. పసిఫిక్ నార్త్‌వెస్ట్, రాకీ పర్వతాలు, న్యూ ఇంగ్లాండ్, పశ్చిమ న్యూయార్క్‌లోని కొన్ని ప్రాంతాల్లో తుఫాను ప్రభావం అధికంగా ఉన్నట్లు తెలిపారు. న్యూయార్క్‌లోని బఫెలో సమీపంలో ఐదు రోజుల వ్యవధిలో సుమారు 75 అంగుళాల (1.9 మీటర్లు) మంచు కురిసిందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## రష్మికతో పెళ్లి రూమర్స్ పై స్పందించిన విజయ్ దేవరకొండ



టాలీవుడ్ రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ మరియు రష్మిక 2024 ఫిబ్రవరిలో పెళ్లి పీటలు ఎక్కనున్నారని వార్తలు వచ్చాయి. తాజాగా లైఫ్‌స్టైల్ ఆదియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో విజయ్ దేవరకొండ ఈ గాసిప్‌పై స్పందించారు. ఈ స్టార్ హీరో మాట్లాడుతూ... ఫిబ్రవరిలో నాకు నిశ్చితార్థం లేదా పెళ్లి జరగడం లేదు. ప్రతి రెండేళ్లకోసారి నాకు పెళ్లి చేయాలని పత్రికలు భావిస్తున్నాయి. నేను ప్రతి సంవత్సరం ఈ పుకారు వింటూనే ఉన్నాను అని అన్నారు. విజయ్ మరియు రష్మిక గీత గోవిందం మరియు డియర్ కామ్రేడ్ అనే రెండు చిత్రాలలో నటించారు.

## ‘జైలర్2’ సిద్ధమా?



2023లో ఘన విజయాన్ని సొంతం చేసుకున్న చిత్రాల్లో ‘జైలర్’ ఒకటి. రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దర్శకత్వంలో తెరకెక్కింది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించారు. బాక్సాఫీస్ దగ్గర సంచలన విజయాన్ని నమోదు చేసిందీ చిత్రం. రూ. 600 కోట్లకుపైగా వసూళ్లు కొల్లగొట్టిన ఈ చిత్రం కొనసా గింపు కోసం రంగం సిద్ధమైనట్టు తెలుస్తోంది. ‘జైలర్ 2’ పేరుతో సామాజిక మాధ్యమాల్లో చర్చ కొనసాగుతోంది. దర్శకుడు నెల్సన్ స్క్రిప్ట్ సిద్ధం చేసే పనిలో ఉన్నారని, ఇదొక ఫ్రాంచైజీగా మారనుం దనేది తమిళ సినీవర్గాల మాట. ప్రస్తుతం రజనీకాంత్ ‘వేట్టయాన్’ అనే సినిమా చేస్తున్నారు. టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇది పూర్తయ్యాక ‘జైలర్ 2’ పట్టాలెక్కే అవకాశాలు న్నట్టు సమాచారం.

# మహేశ్‌బాబు ఫ్యాన్స్‌కు కిక్కిచ్చే అప్‌డేట్..



రీసెంట్‌గా గుంటూరు కారం సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్‌బాబు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో ఎస్ఎస్ఎంబీ 28గా తెరకెక్కిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ఈ మూవీ రిలీజైన తర్వాత మరోవైపు మహేశ్ బాబు ఎస్ఎస్ఎంబీ 29 (%ంంఎఎ%29)తో బిజీ అవబోతున్నాడని ఇప్పటికే వార్తలు ఫిలింనగర్ సర్కిల్‌లో రౌండప్ చేస్తున్నాయి. తాజాగా ప్రిన్స్ అభిమానులకు మంచి కిక్కిచ్చే అప్‌డేట్ బయటకు వచ్చింది. ఎస్ఎస్ఎంబీ 29కు సంబంధించి డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ ఏడాది ఉగాది నుంచి రెగ్యులర్ షూటింగ్ కూడా మొదలు కానుందట. అంతేకాదు ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రాబోతున్న ఎస్ఎస్ఎంబీ 29 స్క్రిప్ట్ వర్క్ పూర్తి చేశానని, ఇందులో పాపులర్ హాలీవుడ్ యాక్టర్ కూడా నటించే అవకాశాలున్నాయని రైటర్ విజయేంద్రప్రసాద్ హింట్ కూడా ఇచ్చేశారు. ఈ చిత్రాన్ని 2026 ఉగాది కానుకగా విడుదల చేయనున్నట్టు సమాచారం. యాక్షన్ డ్రామా నేపథ్యంలో అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కించబోతున్న ఈ మూవీలో హిందీ యాక్టర్లతోపాటు వరల్డ్‌వైడ్‌గా ఉన్న స్టార్ యాక్టర్లను తీసుకోవాలని ప్లాన్ చేస్తున్నట్టు ఇప్పటికే నెట్టింట వార్తలు షికారు చేస్తున్నాయి. ఇదే నిజమైతే జక్కన్న నుంచి మరో గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్ రావడం పక్కా అయిపోయినట్టేనంటున్నారు సినీ జనాలు. ఎస్ఎస్ఎంబీ 29 కోసం రామోజీఫిలిం సిటీలో ఏకంగా రూ.100 కోట్ల ఖర్చుతో భారీ సెట్‌లో షూటింగ్‌కు ప్లాన్ చేస్తున్నారని.. ఫిలింనగర్ సర్కిల్‌లో వార్తలు రౌండప్ చేస్తున్నాయి. ఈ సెట్‌లోనే అగ్రభాగం షూటింగ్ జరుగనుండగా.. మిగిలిన భాగాన్ని ఆఫ్రికా, యూరప్‌లో ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం.

## అనుదీప్ దర్శకత్వంలో...



‘జాతిరత్నాలు’ ఫేం అనుదీప్.కె.వి. దర్శకత్వంలో రవితేజ కథానాయకుడిగా ఓ సినిమాకి రంగం సిద్ధమైంది. ఈ కలయికలో సినిమా ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రూపొందనుంది. ఒకవైపు స్క్రిప్ట్ పనులు కొనసాగుతుండగా... మరోవైపు తారాగణం ఎంపికపై కూడా కసరత్తులు జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇందులో రవితేజ సరసన రుక్మిణీ వసంత్ కథానాయికగా నటించే అవకాశాలున్నట్టు సమాచారం. ‘సప్త సాగరాలు దాటి’ చిత్రంతో ప్రేక్షకులకు చేరువైన నటి రుక్మిణీ వసంత్. ప్రస్తుతం రవితేజ ‘మిస్టర్ బచ్చన్’ చిత్రం చేస్తున్నారు. అది పూర్తయ్యాక అనుదీప్ దర్శకత్వంలో సినిమా మొదలయ్యే అవకాశాలున్నాయి.

## ఆ స్టార్ డైరెక్టర్ తో సినిమాకి రెడీ అయిన సూర్య..!?

తమిళ స్టార్ హీరోసూర్య గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూ స్టార్ హీరోగా కొనసాగుతున్నాడు సూర్య. ఎప్పుడు ఒకే విధమైన పాత్రలను కాకుండా ఎప్పటికప్పుడు ఫ్రెష్ పాత్రలను ఎంచుకుంటూ వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నాడు. ఈ క్రమంలోనే తనను తాను అప్డేట్ చేసుకునే పాత్రలను ఎంచుకుంటూ ఇండస్ట్రీలో ఇప్పుడు టాప్ హీరోగా కొనసాగుతున్నాడు. రెగ్యులర్ గా ఉండే పాత్రలు చేయడానికి ఎప్పుడూ కూడా అసలు ఇష్టపడడు సూర్య. అందువల్లే ఒక గజిని శివ పుత్రుడు జై భీమ్ వంటి సినిమాలను చేసి భారీ విజయాన్ని అందుకున్నాడు. అయితే చాలా సంవత్సరాల నుండి తెలుగులో డైరెక్ట్ గా సినిమాలో చేయడం లేదు సూర్య. ఈ క్రమంలోనే చాలామంది తెలుగు స్టార్ డైరెక్టర్లు సూర్యతో డైరెక్ట్ తెలుగు సినిమా చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అయినప్పటికీ కొన్ని కారణాలవల్ల ఈ సినిమాలను పోస్ట్ ఫోన్ చేస్తూ వస్తున్నాడు సూర్య. ఇప్పుడు మాత్రం మాటలు మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో సూర్యసినిమా చేయబోతున్నాడు అంటూ వార్తలైతే వస్తున్నాయి. రీసెంట్ గా త్రివిక్రమ్ దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా వచ్చిన గుంటూరు కారం సినిమా ప్రేక్షకులను పెద్దగా ఆకట్టుకోలేదు. దాంతో నెక్స్ట్ తీయబోయే సినిమా మీద గురిజి ఎలాంటి కసరత్తులు చేస్తాడో చూడాలి. ఇక ఆయన నెక్స్ట్ అల్లు అర్జున్ తో ఒక భారీ ప్రాజెక్ట్ చేస్తున్నాడు. ఇక ఈ సినిమా పూర్తి అయ్యాక సూర్యతో సినిమా చేసే అవకాశాలు ఉన్నాయంటూ వార్తలైతే వస్తున్నాయి. త్రివిక్రమ్ అఆ సినిమా రిలీజైన తర్వాతే వీళ్ళ కాంబినేషన్



లో సినిమా రావాల్సింది కానీ అప్పటినుంచి ఇప్పటివరకు ఆ సినిమా పోస్ట్ పోన్ అవుతూ వస్తుంది. ఇక ఎట్టకేలకు అల్లు అర్జున్ తో సినిమా తర్వాత సూర్యసినిమా చేయాలని కాన్సెప్ట్ లో త్రివిక్రమ్ ఉన్నట్టుగా తెలుస్తుంది. ఇక విషయాన్ని సూర్యకి కూడా చెప్పారట. దాంతో తొందర్లోనే ఈ సినిమాకి సంబంధించిన ఆఫీషియల్ అనౌన్స్మెంట్ కూడా రాబోతున్నట్లుగా వార్తలు అయితే వస్తున్నాయి. త్రివిక్రమ్ డైరెక్షన్ లో సూర్య నటిస్తే ఆ సినిమా ఎలా ఉండబోతుంది అంటూ ఇప్పటికి ప్రేక్షకులు ఊహగానాలు కూడా వేస్తున్నారు. త్రివిక్రమ్ ఫార్మాట్ లోకి సూర్య వస్తాడా..? లేదా సూర్య స్టైల్ లో కి త్రివిక్రమ్ వస్తాడా అనేది కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది..!!

## ఇబ్రహీం-ఖుషీ జంటగా..?



స్టార్ల వారసులు నాయికానాయకులుగా మరో చిత్రం ముస్తాబవుతోంది. అతిలోక సుందరి శ్రీదేవి రెండో కుమార్తె ఖుషీ కపూర్, సీనియర్ నటుడు సైఫ్ అలీఖాన్ కుమారుడు ఇబ్రహీం అలీఖాన్ జంటగా ఓ రొమాంటిక్ కామెడీ సినిమా తెరకెక్కనుంది. ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ నిర్మించనుంది. మొదట్లో ఈ చిత్రానికి కరణ్ జోహార్‌నే దర్శకత్వం వహిస్తారనే ఊహాగానాలు వెలువడ్డాయి. కానీ ఆయన శిష్యురాలు శౌనా గౌతమ్ కెప్టెన్ బాధ్యతలు తీసుకున్నట్టు తెలుస్తోంది. ఆ వార్తలకు బలం చేకూర్చుతున్నట్టుగా ఉన్న ఫొటోని కరణ్ ఆదివారం సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. ‘శౌనా.. నా ప్రేమాశీస్సులు ఎల్లప్పుడూ నీకు ఉంటాయి. లెట్స్ గో.. డే వన్’ అని కామెంట్ చేశారు. ఈ ఫొటోలో శౌనా క్లాప్‌బోర్డ్ సైతం పట్టుకొని ఉండటంతో.. అధికారికంగా చిత్రీకరణ ప్రారంభం అయినట్టు సమాచారం.

# టమాట ఎక్కువ తింటే ఈ సమస్యలు తప్పవు?

టమాట లేని కూర ఏది ఉండదు. ఈ టమాట అనేది మన ఆరోగ్యానికి చాలా విధాలుగా మేలు చేస్తుంది. టమాటాల్లో ఫాస్పరస్, పొటాషియం, కాల్షియం, విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, పొటాషియం, యాంటీ ఇన్ఫ్లమేటరీ తదితర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే అతి సర్వత్రా వర్జయేత్ అన్నట్లు ఏదైనా అతిగా తీసుకుంటే అనర్థమే. టమాటాల విషయం లోనూ ఇది వర్తిస్తుంది. కొందరు తమ ఆహారంలో టమాటాలను ఎక్కువగా వినియోగిస్తుంటారు. అయితే ఎన్ని ప్రయోజనాలున్నా, రుచిగా ఉన్నా టమాటాలు ఎక్కువగా తినడం అంత మంచిది కాదు. ముఖ్యంగా ఈ అనారోగ్య సమస్యలున్న వారు టమాటాలు ఎక్కువగా తీసుకోకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. టమాటాలో హిస్టామిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది శరీరంలో అలర్జీల సమస్యలను కలిగిస్తుంది. టమాటాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల గొంతులో చికాకు, తుమ్ములు, తామర, నాలుక, ముఖం, నోటి వాపు వంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. మీకు ఇప్పటికే ఈ సమస్యలన్నీ ఉంటే, మీ ఆహారంలో టమటాల వినియోగాన్ని తగ్గించడం మేలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. టమాటాల్లో ఆమ్ల స్వభావం ఉంటుంది. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల గ్యాస్ట్రిక్ యాసిడ్ ఉత్పత్తి అవుతుంది. టమాటాలు అధికంగా తింటే గుండెల్లో మంట, అసిడిటీ, యాసిడ్ రిఫ్లక్స్, జీర్ణ సమస్యలు తలెత్తుతాయి. అధిక అసిడిటీ సమస్య ఉన్నవారు టమాటాలు మితంగా తీసుకోవడం మంచిదంటు



న్నారు నిపుణులు. అలాగే టమాటాల్లో కాల్షియం ఆక్సలేట్ పుష్కలంగా ఉంటుంది. ఆహారంలో టమాటాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీ స్టోన్ సమస్యలు తలెత్తుతాయి. ఇప్పటికే కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్నవారు టమాటాలకు దూరంగా ఉండాలని ఆయుర్వేదం నిపుణులు సూచిస్తున్నారు. ఒక్కోసారి మూత్రపిండాలు దెబ్బతినే ప్రమాదం కూడా ఉంది. ఇంకా ఈ టమాటాల్లో సోలనిన్ అనే ఆల్కలాయిడ్ ఉంటుంది. ఇది మీ కీళ్లలో వాపు, నొప్పిని కలిగిస్తుంది. టమాటాలు మన కణాలలో కాల్షియం ఉత్పత్తి చేయడానికి పనిచేస్తుంది. అయితే ఎక్కువగా తీసుకుంటే ఇది వాపుకు దారి తీస్తుంది. నిలబడటం, కూర్చోవడం, ఒక్కోసారి నడవడం కూడా చాలా కష్టంగా మారుతుంది.

# సీతాఫలం తింటే కలిగే ప్రయోజనాలు ఇవే..!

ప్రస్తుత సమాజంలో చాలా మంది ప్రజలు ఊబకాయంతో బాధపడుతున్నారు. వారు బరువు తగ్గడానికి మార్గాలను అన్వేషిస్తూనే ఉంటారు. కొంతమంది బరువు పెరగడానికి చాలా ప్రయత్నాలు చేస్తుంటారు. చాలా తింటారు. కానీ శరీర బరువు అలాగే ఉంటుంది. దీనివల్ల చాలాసార్లు వారు ఇబ్బంది పడాల్సి వస్తుంది. మీరు కూడా సన్నగా ఉండటం వల్ల ఇబ్బంది పడుతుంటే మీరు ఈ పండును మీ ఆహారంలో క్రమం తప్పకుండా చేర్చుకోవచ్చు. మీ రోజువారీ ఆహారంలో ఈ పండు తినడం వల్ల మీ శరీరంలో ఫలితాలు ఆటోమేటిక్‌గా కనిపిస్తాయి. అంతే కాకుండా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. బరువును పెంచే పండ్లలో ముఖ్యమైనది సీతాఫలం ఈ పండును సీతాఫలం, షుగర్ యాపిల్, చెరిమోయా అని కూడా పిలుస్తారు. సీతాఫలంలో డజన్ల కొద్దీ పోషకాలు ఉన్నాయి. వీటిలో ఫైబర్, ఐరన్, విటమిన్ ఎ, విటమిన్ సి, మెగ్నీషియం, పొటాషియం ఉన్నాయి. సీతాఫలం తినడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుందాం. ఈ పండు మిమ్మల్ని ఎలా ఆరోగ్యంగా ఉంచుతుందో కూడా తెలుసుకుందాం..! మీరు మీ తక్కువ బరువు గురించి ఆందోళన చెందుతుంటే మీ ఆహారంలో సీతాఫలాన్ని చేర్చుకోండి. మీరు ఉదయం అల్పాహారంగా సీతాఫలం షేక్ లేదా స్మూడీని తయారు చేసుకోవచ్చు. ఈ పండును పెరుగులో కలిపి కూడా తినవచ్చు. మీరు వ్యాయామం తర్వాత కూడా తినవచ్చు. ఇది బరువును పెంచుతుంది. ఇందులో క్యాలరీలు పుష్కలంగా లభిస్తాయి. మీరు మలబద్ధకం వంటి సమస్యలతో పోరాడుతుంటే పొట్టను సరిగ్గా శుభ్రం చేయకపోతే సీతాఫలాన్ని ఆహారంలో చేర్చుకోండి. దీన్ని తినడం వల్ల జీర్ణ సమస్యలు దూరమవుతాయి. ఈ పండు మలబద్ధకాన్ని పోగొడుతుంది. ఇందులో ఉండే డైటరీ ఫైబర్ గ్యాస్, ఎసిడిటీ సమస్యను కూడా దూరం చేస్తుంది. సీతాఫలంలో



విటమిన్ సి పుష్కలంగా లభిస్తుంది. శరీరంలో ఈ విటమిన్ లోపం వల్ల అనేక సమస్యలు వస్తాయి. సీతాఫలం తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఈ పండు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీనివల్ల మనిషికి రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. సీతాఫలంలో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది శరీరాన్ని డిటాక్సిఫై చేస్తుంది. కిడ్నీని ఆరోగ్యంగా ఉంచడంతో పాటు దాని పనితీరు సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది. ఈ పండును ఉదయం లేదా సాయంత్రం సలాడ్‌గా కూడా తినవచ్చు. సీతాఫలంలో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను పెంచుతుంది. నేరుగా ఉంచుతుంది. ఇది డయేరియా వంటి సమస్యలను దూరం చేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ వంటి సమస్యలకు కూడా ఇది ఔషధంగా పనిచేస్తుంది. సీతాఫలంలో పొటాషియం, కాల్షియం, ఐరన్ పుష్కలంగా లభిస్తాయి. ఇది ఎముకలు, కండరాల నుండి నొప్పి ఫిర్యాదులను తగ్గిస్తుంది. ఇది ఎముకలను లోపలి నుండి బలపరుస్తుంది.

## రాత్రి పడుకునే ముందు

# సోంపు తీసుకుంటే చాలా మంచిది..

మధుమేహ వ్యాధిగ్రస్తులకు చక్కెరను నియంత్రించడం నిజంగా కష్టమైన పని. ఒక్కోసారి ఉపవాసం వల్ల షుగర్ లెవెల్ పెరుగుతుంది. ఇది కాకుండా మధుమేహంలో మలబద్ధకం కూడా ఒక సమస్య. ఇలాంటి పరిస్థితిలో మీరు చక్కెరను నియంత్రించడానికి ఫెన్నెల్ సహాయం తీసుకోవచ్చు. రాత్రి పడుకునే ముందు ఫెన్నెల్ నమలడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇవి మీ జీర్ణక్రియ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు మధుమేహం లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది కాకుండా ఈ పని చేయడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. డయాబెటిక్ పేషెంట్లు పడుకునే ముందు సోంపు



నమలడం వల్ల షుగర్ అదుపులో ఉంటుంది. సోంపులో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. ఇది చక్కెర జీవక్రియలో సహాయపడుతుంది. అంతేకాకుండా ఇందులోని ఫైటోకెమికల్స్ రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడే ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచడంలో సహాయపడతాయి. కాబట్టి ఇది చక్కెరను తగ్గించడంలో సహాయపడుతుంది. డయాబెటిస్‌లో సోంపు నమలడం వల్ల మలబద్ధకం సమస్య నుండి ఉపశమనం లభిస్తుంది. నిజానికి మలబద్ధకం మధుమేహంలో చక్కెరను పెంచుతుంది. ఫెన్నెల్ కడుపు జీవక్రియ రేటును పెంచుతుంది ప్రేగు కదలికను వేగవంతం చేస్తుంది. ఇది మలానికి పెద్దమొత్తంలో జోడించడానికి పని చేస్తుంది. ఇది మలాన్ని సులభతరం చేస్తుంది. మలబద్ధకం నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. కొన్ని సోంపు గింజలు మీ కళ్ళకు అద్భుతాలు చేస్తాయి. ఇందులో కళ్లకు అవసరమైన విటమిన్ ఎ ఉంటుంది. ఫెన్నెల్ సీడ్ సారం గ్లాకోమా నుండి కూడా రక్షిస్తుంది. డయాబెటిస్‌లో సోంపును నమలడం వల్ల రెటినోపతి వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కాబట్టి ఈ కారణాలన్నింటికీ మధుమేహ వ్యాధిగ్రస్తులు సోంపు తీసుకోవాల్సి ఉందని తెలుస్తోంది.

## మేకపాలు తాగడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాల గురించి మీకు తెలుసా?

మాములుగా మనం ఆవు పాలు లేదా గేదె పాలు ఎక్కువగా తాగుతూ ఉంటాము. కానీ ఇదివరకటి రోజుల్లో అనగా మన అమ్మమ్మ తాతయ్యల కాలంలో మేక పాలు కూడా తాగేవారు. అప్పట్లో మేకలు బాగా ఉండటం వల్ల గేదెపాలు ఆవుపాల కంటే ఎక్కువగా మేకపాలు తాగేవారు. ఇప్పుడు కూడా ఎక్కడో మారుమూల పల్లెటూర్లలో మాత్రమే ఈ మేకపాలను తాగుతున్నారు. ఇటీవల కాలంలో మేకపాల వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకున్న తర్వాత వాటిని తాగడానికి చాలామంది ఆసక్తిని చూపిస్తూ ఉండడంతో మేకపాలకు మళ్ళీ ఆదరణ విపరీతంగా పెరుగుతోంది. మేక పాలలో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. వీటిని మన డైట్‌లో చేర్చుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. మరి మేక పాల వల్ల కలిగే ఆ ప్రయోజనాలు ఏంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం..

# ఈ ఆకుతో ధూపం వేస్తే రోగాలన్నీ పరార్..!!



మన హిందూ సంప్రదాయంలో దేవుని పూజించి ధూపం, దీపం చేయడం మన చాలా పవిత్రంగా భావిస్తాము. దీనితో మనకు మంచి కలిగి కుటుంబం ఆర్థికంగా మరియు సామాజికంగా అభివృద్ధి చెందుతుందని గట్టిగా నమ్ముతాం కదా. అదే విధంగా ప్రకృతిలో లభించే కొన్ని ఆకులతో దూపం వేయడం వల్ల, ఇంట్లో పాజిటివ్ ఎనర్జీ కలగడమే కాకుండా వాటిలో ఉన్న సుగుణాల వల్ల, ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఈ ఒక్క ఆకుతో సాయంత్రం పూట దూపం వేయడం వల్ల, ఇంట్లో ఎటువంటి బ్యాక్టీరియా వైరస్ లు ఉన్న కూడా పారిపోతాయంట. మరి ఆకు ఏంటో మనము తెలుసుకుందాం పదండి.. ఈ ఆకు ప్రతి పెరట్లోనూ ఈజీగా పెంచుకోవచ్చు కూడా. అందులోనూ ఇది శివునికి ఎంతో ప్రీతికరమైన ఆకు, అదే ఉత్తరేణి ఆకు. ఈ ఉత్తరేణి ఆకుతో వినాయకుని పూజించడం వల్ల కూడా వినాయకుని కృప మన మీద కలిగి సర్వ విఘ్నాలు తొలగిపోతాయి. ధూపం వేయడానికి ముందుగా ఈ ఆకులను తీసుకొని బాగా శుభ్రం చేసి నీడ పాటున ఎండబెట్టుకోవాలి. ఉత్తరేణి ఆకులు ఇలా ఎండిన ఉత్తరేణి ఆకులను పొడిగా చేసి ఒక సీసాలో భద్రపరుచుకోవాలి. ఇందులో ఒక స్పూన్ ఉత్తరేణి ఆకు పొడి, ఒక చిటికెడు సాంబ్రాణి, అర స్పూన్ నెయ్యి వేసి బాగా కలపాలి. దీనిని నిప్పులపై వేస్తూ ఇల్లంతా ధూపం పట్టాలి. ఇలా రోజు సాయంత్రం పూట ఇల్లంతా ధూపం వేయడం వల్ల, ఇంట్లో పాజిటివ్ ఎనర్జీ కలగడమే కాకుండా, ఇంట్లో ఉన్న దోమలు కూడా పారిపోతాయి. మరియు గాలిలో ప్రాణాంతకమైన వైరస్లు, పంగస్ లు, బ్యాక్టీరియాలు ఎక్కువగా ఉంటాయి కనుక. వీటి వల్ల ఎన్నో ప్రాణంతకమైన జబ్బులు చుట్టూ ముడతాయి. వాటిని నిర్మూలించడానికి కూడా ఈ ధూపం చాలా బాగా పనిచేస్తుంది. అంతేకాక ఈ ధూపం నుంచి వచ్చే పొగను పీల్చడం వల్ల, ఊపిరితిత్తులు దృఢంగా తయారై, జలుబు దగ్గు వంటివి కూడా దరిచేరకుండా కాపాడుతుంది. కావున మీరు కూడా ఈసారి ఇంట్లో ధూపం వేసేటప్పుడు, ఉత్తరేణి ఆకుతో ధూపం వేయడం మాత్రం అస్సలు మర్చిపోకండి. ఈ ధూపంతో అదృష్టానికి అదృష్టం ఆరోగ్యానికి ఆరోగ్యం కలుగుతుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**